# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




"హరిద్రా ఘటనం" తో మొదలైన శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

లోపలి పేజీలో


అనంతపురము | సంపుటి:02 | సంచిక:202 | శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada,Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


## థాయ్ మహిళా ప్రధాని షినవత్రా నుంచి ప్రధాని మోదీకి విశిష్ట కానుక



**-థాయ్‌లాండ్ లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ**
**-థాయ్ ప్రధాని షినవత్రాతో ద్వైపాక్షిక సమావేశం**
**-ఈ సందర్భంగా మోదీకి తిపిటక గ్రంథం బహూకరణ**

న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీకి థాయ్‌లాండ్ ప్రధాని పెటోంగ్‌టార్న్ షిన వత్రా విశిష్ట కానుకను అందజేశారు. బ్యాంకాక్‌లో జరిగిన ద్వైపాక్షిక చర్చల సందర్భంగా 'ది వరల్డ్ తిపిటక: సజ్ఝాయ ఫొనెటిక్ ఎడిషన్' పేరు గల బౌద్ధ గ్రంథాన్ని మోదీకి బహూకరించారు.

మిగతా 2లో



# 'స్వర్ణ గ్రామం' పేరుతో ఐఏఎస్‌ల పల్లె నిద్ర

**-కేబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సుదీర్ఘంగా మాట్లాడిన సీఎం**
**- ప్రభుత్వం ఇస్తున్న పథకాలు, రుషికొండ ప్యాలెస్‌పై చర్చ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
స్వర్ణ గ్రామం పేరుతో ఐఏఎస్‌లు పల్లె నిద్ర చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. మంత్రి వర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం పలు అంశాలపై మాట్లాడారు. ప్రజల కు ఎంతో చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నామని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై చర్చించారు.శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలనే అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పొరుగు రాష్ట్రాల్లో నాలుగో వంతు కూడా అమలు చేయడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి శాఖ కేంద్ర పథకాలను అధ్యయనం చేసి రాష్ట్రానికి నిధులు వచ్చేలా ప్రయత్నం చేయాలని మంత్రులకు సీఎం సూచించారు.

రుషికొండపై భవనాలను ఏం చేద్దాం: రుషి కొండ ప్యాలస్‌పైనా మంత్రులతో సీఎం చర్చించారు. రుషికొండపై జగన్ నిర్మించిన భవనాలను ఏం చేయాలన్న దానిపైనా మరోమారు చర్చించారు. మొదట మంత్రులంతా రుషి కొండ ప్యాలస్‌ను సందర్శించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆ తర్వాత ఏం చేద్దామన్న అంశంపై మంత్రులు అభిప్రాయాలు చెప్పాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం: గత ప్రభుత్వంలో ఓ పద్ధతి లేకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క టీటీడీలోనే 4000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమని స్పష్టం చేశారు.

మిగతా 2లో

## రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**-రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు**
**-వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై కేంద్ర మంత్రి రిజిజు స్పష్టీకరణ**
**-వక్ఫ్ బోర్డులలో మహిళలకు ప్రాధాన్యం**
**-గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ**
**-ఇప్పటికే లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం**

న్యూఢిల్లీ:కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

మిగతా 2లో




## సునీతను ఏమైనా చేస్తారేమో

**-వివేకా హత్య కేసుపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు**
**-నిందితుడు అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉండి సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపణ**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డి వ్యవహార శైలిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డి బెయిల్‌పై యథేచ్ఛగా బయట తిరగడం వలనే న్యాయం జరగడం లేదని షర్మిల అభిప్రాయపడ్డారు. ఇంక అవినాష్‌రెడ్డి బెయిల్‌పై బయట ఉండి సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.బెయిల్‌పై ఉన్న వ్యక్తులు సాక్షులను బెదిరించి, ఒత్తిడి చేస్తుంటే న్యాయం ఇంకెప్పటికి జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అదేవిధంగా సునీతకు ఇద్దరు పిల్లలు న్నారని కానీ ఆమె ప్రాణాలకు రక్షణ లేదని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా హత్య కేసు నిందితులు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉందని ఇటీవల నాకు తెలిసిన అంశాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయని షర్మిల వివరించారు.అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వం అఫిడవిట్‌లో పలు అంశాలు చెప్పిందని విచారణ అధికారులను అవినాష్ పిలిపించుకుని బెదిరించారని అఫిడవిట్‌లో ఉందని షర్మిల పేర్కొన్నారు. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగట్లేదని సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా బెయిల్ రద్దు చేయట్లేదని అన్నారు. సునీత, ఆమె భర్త హత్య చేయించారని తప్పుడు రిపోర్టుపై అవినాష్ అధికారులతో సంతకాలు చేయించారు కానీ హత్య జరిగిన సమయంలో ఘటనా స్థలంలో ఉన్నది అవినాష్ రెడ్డేనని స్పష్టం చేశారు.

## మూడోసారి కూడా విచారణకు కాకాణి డుమ్మా !

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



మూడోసారి కూడా విచారణకు కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు. ఇప్పటికే మూడు సార్లు కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చిన పోలీసులు... విచారణకు రావాలని కోరారు. హైకోర్టులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పిటిషన్ దాఖలు ఐంది. ముందస్తు బెయిల్ పిటిషన్ల పై విచారణ జరిగింది. అయితే విచారణ తర్వాత కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరుకు వస్తారంటూ ప్రచారం జరిగింది.

అక్రమ క్వార్ట్జ్ తవ్వకాల కేసులో A4 గా ఉన్నారు కాకాణి గోవర్ధన్ రెడ్డి. తాజాగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పొదలకూరులో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు ఐంది. కాగా తాటిపర్తిలో రూ. 250 కోట్ల విలువైన క్వార్జ్ దోపిడీ చేశారని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. మరోవైపు ఈ రోజు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని మూడోసారి నోటీసులు ఇచ్చారు పోలీసులు. కానీ మూడోసారి కూడా విచారణకు కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు.

## మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా



## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం

**-మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం**
**-పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**
**-రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా**
**-పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు**
**-గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్**
**-ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి**

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-
రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 'పట్టా'భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించానని తెలిపారు.ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

మిగతా 2లో

## అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**-కోర్టు విచారణలో ఉన్న అంశంపై వ్యాఖ్యలు చేయడమేంటని ఫైర్**
**-బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి సంయమనం అవసరమని హితవు**
**-ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణలో జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం**



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు సంయమనంతో వ్యవహరించాలని హితవు పలికారు. కోర్టు విచారణలో ఉన్న అంశంపై వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ గవాయి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించిన పిటిషన్ పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.బీఆర్ఎస్ తరఫు న్యాయవాది ఆర్యమా సుందరం వాదనలు వినిపిస్తూ.. ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కోర్టులో ప్రస్తావించారు. 'రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావు' అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2లో

## బెట్టింగ్ యాప్ కుంభకోణంలో ఛత్తీస్ గఢ్ మాజీ సీఎం పాత్ర.. సీబీఐ కేసు నమోదు



ఛత్తీస్ గఢ్ :దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణంలో ఛత్తీస్ గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బాఘెల్ పాత్ర ఉందని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు బాఘెల్ పై కేసు నమోదు చేశారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ కుంభకోణం లబ్ధిదారులలో బాఘెల్ కూడా ఉన్నారని ఎఫ్ఐఆర్ లో పేర్కొంది.బాఘెల్ పై నేరపూరిత కుట్ర, మోసం, ఛత్తీస్ గఢ్ జూద నిషేధ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో మొత్తం 19 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది.

కాగా, బెట్టింగ్ యాప్ కుంభకోణంలో బాఘెల్ పాత్ర కూడా ఉందని గతంలో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సీబీఐ అధికారులు నమోదు చేసిన కేసుపై భూపేశ్ బాఘెల్ స్పందిస్తూ.. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని మండిపడ్డారు.

ప్రజాభూమి

## అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

దీనిపై జస్టిస్ బీఆర్ గవాయి తీవ్రంగా స్పందించారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సంయమనం పాటించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, మిగతా రెండు వ్యవస్థల నుంచి అలాంటి గౌరవాన్ని తాము కోరుకుంటున్నామని ఆయన అన్నారు.స్పీకర్ సర్వస్వతంత్రుడని, ఆయనను కోర్టులు శాసించలేవన్న వాదనపై జస్టిస్ బీఆర్ గవాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై న్యాయస్థానాలు చేతులు కట్టుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో అసెంబ్లీ స్పీకర్‌ను కోర్టులో నిలబెట్టామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఫిరాయింపులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని జస్టిస్ బీఆర్ గవాయి పేర్కొన్నారు.పలాస టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే శిరీష ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలకు సంబంధించి అర్జీలు సమర్పించారు.

## థాయ్ మహిళా ప్రధాని షినవత్రా నుంచి ప్రధాని మోదీకి విశిష్ట కానుక

మొదటిపేజీ తరువాయి

ఈ చర్య భారత్, థాయ్‌లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక, భాషాపరమైన, మతపరమైన సంబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది.'తిపిటక' అంటే పాలీ భాషలో 'మూడు బుట్టలు'. ఇది బౌద్ధ ధర్మ గ్రంథాలలో ప్రధానమైనది. ఇందులో బౌద్ధ సన్యాసుల నియమాలు, సూత్రాలు, బోధనలు సంగ్రహించబడి ఉంటాయి. ఈ గ్రంథం మొత్తం 108 సంపుటాలుగా ఉంది. థాయ్ ప్రభుత్వం రాజు భూమిబల్ అతుల్యతేజ్ (రామ-9), రాణి సిరికిట్ 70వ వార్షికోత్సవం సందర్భంగా 2016లో 'వరల్డ్ తిపిటక ప్రాజెక్ట్'లో భాగంగా ఈ ప్రత్యేక ఎడిషన్‌ను ప్రచురించింది. పాలి, థాయ్ లిపులలో రూపొందించబడిన ఈ గ్రంథం, తొమ్మిది మిలియన్లకు పైగా పదాలను కలిగి ఉంది. అంతేకాకుండా, ఇది కచ్చితమైన ఉచ్ఛారణతో పఠించేందుకు వీలుగా రూపొందించబడింది.కానుక అందుకున్న సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "ప్రధాని షినవత్రా నాకు తిపిటకను బహుమతిగా ఇచ్చారు. లార్డ్ బుద్ధుని పుణ్యభూమి అయిన భారతదేశం తరపున నేను దానిని వినయంగా స్వీకరించాను. గత సంవత్సరం, భారతదేశం లార్డ్ బుద్ధుని పవిత్ర అవశేషాలను, ఇద్దరు ప్రధాన మతగురువులను థాయ్‌లాండ్‌కు పంపింది. దాదాపు నాలుగు మిలియన్ల మంది ప్రజలు ఆ అవశేషాలకు నివాళులర్పించారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు.థాయ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, థాయ్‌లాండ్ రాజులు బౌద్ధమత సంరక్షకులుగా ఉండటంతో పాటు, తిపిటకను ఇతర దేశాలకు వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

## 'స్వర్ణ గ్రామం' పేరుతో ఐఏఎస్‌ల పల్లె నిద్ర: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

దీనిపై ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి, ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని సూచించారు.

మనం అప్రమత్తంగా ఉండాలి: పాస్టర్ ప్రవీణ్ మరణంపై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని ప్రవీణ్ మరణం మిస్టరీ చేదనలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మనం అప్రమత్తంగా ఉండకపోతే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని మండిపడ్డారు. చేసిన మంచి చెప్పుకోవటానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పీపీపీ విధానంతో డ్రీమ్ ప్రాజెక్ట్: పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా రాష్ట్రంలో కరవు కష్టాలు తీర్చడంతో పాటు తెలంగాణకు నీరు అవసరమైనా ఇవ్వొచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. తన డ్రీమ్ ప్రాజెక్టైన దీనిని పీపీపీ విధానంతో అనుకున్న సమయానికి పూర్తిచేసి తీరాలని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకారం కూడా అందే అవకాశం ఉందని సహచర మంత్రులతో సీఎం తన అభిప్రాయాలు పంచుకున్నారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ వివిధ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనకాపల్లి జిల్లా డీఎల్ పురం సమీపంలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ కార్పొరేషన్‌కు క్యాప్టివ్ పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.11,000 కోట్లతో రెండు దశలుగా నిర్మించనున్న క్యాప్టివ్ పోర్టులో ప్రత్యక్షంగా 6000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇందుకు కాకినాడ గేట్ వే పోర్టు అగ్రిమెంట్ నిబంధనల్ని సవరించేందుకు కేబినెట్ సమ్మతి తెలిపింది.

బార్ లైసెన్సు ఫీజు కుదింపు: పర్యాటకానికి ఊతం ఇచ్చేలా 3 స్టార్ అంత కంటే ఎక్కువ స్టార్ హోటళ్లలో బార్ లైసెన్సు ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. హడ్కో నుంచి నుంచి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.710 కోట్లు రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రం నిర్మాణంలో ఆర్బిట్రేషన్ తీర్పు మేరకు ఏపీ జెన్‌కో, నవయుగ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లకు రూ.1735 కోట్లు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే ఈ చెల్లింపులు చేయాల్సి వచ్చిందని మంత్రి పార్థసారథి వివరించారు.

ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌కు లభించన ఆమోదం: చింతలపూడి లిఫ్ట్ లైనింగ్ పనులపై విచారణకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ పనులకు రూ.44 కోట్లు వ్యయం చేశారని అయితే లైనింగ్ పాడై పదేపదే పూడిక వస్తుండటంపై విచారణ జరపాల్సిందిగా కేబినెట్‌లో తీర్మానించామని మంత్రి పార్థసారథి తెలిపారు. తదుపరి కేబినెట్‌కు నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించామని వెల్లడించారు. ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌ను విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్‌లో ఆమోదం లభించలేదు.దీన్నీ తదుపరి సమావేశానికి నివేదించనున్నారు. పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును సాకారం చేసేలా జలహారతి కార్పొరేషన్ పేరిట ఓ ఎస్ పీవీని ఏర్పాటు చేసేందుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.80,000 కోట్ల నిధులు అవసరమన్న మంత్రి పార్థసారథి కేంద్రం సహకారం కోసం సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

## రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి

మొదటిపేజీ తరువాయి

వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు.రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు.

వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చుని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు.వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయి మ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు తెలియజేశారు.

## మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా

మొదటిపేజీ తరువాయి

2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయని, శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, చేనేతలకు కామన్ ఫెసిలిటీ సెంటర్, స్వర్ణకారులకు జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**అందుకే రెడ్ బుక్ పేరెత్తాను: మంత్రి నారా లోకేశ్**

రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాట మేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది?

ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

## పలాస చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ : ఎస్పి



ప్రజాభూమి పలాస:

పలాస పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈటీవీలో జరిగిన చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 45 లక్షల విలువ కలిగిన బంగారం వెండి ఆభరణాలతో పాటు పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన స్పష్టం చేశారు ఈ మేరకు కేసులను చాకచక్యంగా సేదించిన సిబ్బందికాశీబుగ్గ పోలీస్ స్టేషన్ సిఐ గారికి రాబడిన సమాచారం మేరకు వారు సిబ్బందితో కలసి నర్సపురం రైల్వే గేట్ ఫ్లైఓవర్ చివర ఎక్స్ సర్వీస్మెన్ క్యాంటీన్ కు ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా పోల భాస్కరరావు మరియు ముద్దాడ నరసింహారావు మోటార్ సైకిల్ పై వస్తూ కొట్టు పడగా వారిని సిఐ గారు విచారించగా శ్రీకాకుళం జిల్లాలో 16 దొంగతనాలు మన్యం జిల్లా పాలకొండలో ఒక దొంగతనం అవే కాకుండా గతంలో కూడా శ్రీకాకుళం విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాల్లో కూడా దొంగతనాలు చేసినట్లు 2024 సంవత్సరంలో పలాసలో దొంగలించిన బంగారు ఆభరణాలు అమ్ముటకు పలాస వస్తుండగా పట్టుబడినారు వారి వద్ద నుండి సుమారు 36 లక్షల 80 వేల రూపాయలు విలువగల 435. 52 గ్రాములు 37 తులాలు బంగారం ఆభరణాలు డైమండ్ బ్రాస్లెట్ డైమండ్ లాకెట్ సుమారు 26 వేల రూపాయలు విలువ గల 233. 20 తులాల వెండి వస్తువులు డబ్బులు 25000 మరియు మోటార్ వెహికల్స్ ఒక స్కార్పియో కారుడు సీట్ చేయడమైనది సదురు దొంగలించిన ఆవరణములను ఒడిశాకు చెందిన ముత్యాలు విశాఖపట్నం కు చెందిన బోని గోవిందరాజులు కు మన్యం జిల్లాకు చెందిన గ్రంధి శ్రీనివాసరావు నకు మరియు ఎచ్చెర్ల చెందిన పొలం కృష్ణ లకు దొంగలించిన బంగారం ఇచ్చినారు అలాగే దొంగలించిన కొంత డబ్బులతో ఒక స్కాపియో కారు కొన్నారు ముద్దాడ నరసింహారావు రెండు మోటార్ సైకిల్స్ నన్ను కూడా దొంగలించారు నేరస్థలిద్దరూ ముందుగా ఒక గ్రామాన్నించుకొని నేరం చేయాలనుకున్న రోజు సాయంత్రం సదురు గ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్ళిపోయి వారితో తెచ్చుకున్న మొబైల్ ఫోన్ లను ముందుగానే స్విచ్ ఆఫ్ చేసుకుని తాళాలు వేసి ఉన్న ఇళ్లను రెక్కీ చేసుకొని అదే రోజు రాత్రి వారు తెచ్చుకున్న మోటార్ సైకిల్ ను నేరప్రదేశానికి కొంత దూరంలో ఉంచి చేతికి గ్లౌజులు వేసుకొని వారితో పాటు తెచ్చుకున్న ఇనుప రాడ్ స్క్రూ డ్రైవర్లతో ఇంటి తలుపులు తాళాలను విరగ్గొట్టి వారితో పాటు తెచ్చుకున్న తాళం విరగ్గొట్టి బీరువా తలుపులు విరగ్గొట్టి అందులో ఉన్న బంగారం వెండి వస్తువులు దొంగలు ఇస్తారు పూల భాస్కరరావు తన 9వ తరగతి చదువుతున్నప్పుడు 1998వ సంవత్సరంలో అప్పయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ కాలనీలో ఒక ఇంటికి వెళ్లి డబ్బులు దొంగిలించినాడు అప్పుడు సీతానగర్ టీఎస్ లో తనపై చిన్న పిల్లల కేసు నమోదు అవ్వడం వలన సుమారు మూడు నెలల వైజాగ్ అబ్జర్వేషన్ హోం లో ఉన్నాడు అప్పటినుండి నేరాలు చేయడం మొదలుపెట్టాడు అలాగే ముద్దాడ భాస్కరరావు శ్రీకాకుళంలో ఒక బైక్ షోరూం లో




పనిచేస్తున్నప్పుడు రోజు బైక్ పై షో రూమ్ కి వెళ్ళాలి అని అనుకొని ఒక బైక్ దొంగతనం చేసి దొరికిపోయి జైలుకు వెళ్ళాడు ఇద్దరు విశాఖపట్నం సెంటర్ జైల్లో ఉన్నప్పుడు పరిచయం ఏర్పడి జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి తాళం వేసి ఉన్న ఇళ్లలో రాత్రిపూట దొంగతనాలు చేయటం మొదలుపెట్టారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

జి.కొండూరు ప్రజా భూమి ప్రతినిధి

మైలవరం నియోజవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామంలో రూ.56.65 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే వసంత తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.18.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారులను ప్రారంభించి,రూ.18.40 లక్షల ఎన్ఆర్ఈజీఏస్ నిధులతో నిర్మించిన 8 మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.3లక్షలు వెచ్చించారన్నారు. అలాగే ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం.ఏ.జె.వై) నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన గావించారు. గ్రామాల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,మైలవరం నియోజకవర్గంలో రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టినట్లు వెల్లడించారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి,ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ కూటమి సర్కారు అధికారం చేపట్టిన వెంటనే గుంతల రోడ్ల మరమ్మతులు చేపట్టిందన్నారు. కాగా కొన్ని రహదారులు పునఃనిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకుగానూ రూ.2000 కోట్లతో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని మలచడంలో మంత్రివర్యులు నారా లోకేష్ శ్రమిస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు. అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు, రైతులకు ఉపాధి-ఆదాయం లభించనుందన్నారు.



అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పినపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు వరాల జల్లు కురిపించారు.ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశా లను హైస్కూలుగా అప్ గ్రేడ్ చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ చదివే విద్యార్థిని, విద్యార్థులలో టాపర్స్ గా నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, ఇందుకు తన స్వంత నిధుల నుంచి రూ.50 వేలను చెక్కు రూపంలో అందజేశారు. అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన గరికపాటి ఇందు అనే విద్యార్థినికి రూ.15 వేల చెక్కును అందజేశారు. ఈ విద్యార్థినికి ఇంటర్ మీడియట్ వరకు ఇలానే ప్రతి ఏడాది ఆర్థికసాయాన్ని తన స్వంత నిధుల నుంచి అందజేయనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నత స్థితిలో ఉన్న వారెందరో ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని పేర్కొన్నారు. అలాగే భారత మాజీ రాష్ట్రపతి, దివంగత నేత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనటమే కాదు వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చుతూ విద్యార్థిని, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జి.కొండూరు మండలం పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు కూరపాటి గోవర్ధనరావు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన అనంతరం...ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ...గోవర్ధనరావు నివాసానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు.ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు.అనంతరం జి.కొండూరు మండలం పినపాక గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి జయపాల్ మనుమరాలు చిన్నారి జైస్లీ స్కార్లెట్ అన్నప్రాసన కార్యక్రమం ఇటీవల జి.కొండూరులో జరిగింది.దీని పురస్కరించుకొని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం జి.కొండూరు గ్రామంలోని గరికపాటి జయపాల్ నివాసానికి విచ్చేసి,ఆయన మను మరాలు చిన్నారి జైస్లీ స్కార్లెట్ను ఆశీర్వదించారు. జయపాల్ కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామానికి చెందిన అప్పసాని వెంకట సురేష్ ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లిలో గాయత్రి అపార్ట్మెంట్లో గృహప్రవేశం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అప్పసాని వెంకట సురేష్ దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్డీఏ కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్,



# తండ్రి జైలుకెళ్ళితే ఢిల్లీకి పారిపోయాడు

## - లోకేష్ అజ్ఞానం చూసి టీడీపీ వారే నవ్వుకుంటున్నారు
## - చంద్రబాబు కుమారుడిగానే ఆయనకు గౌరవం
## - మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం



ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:

మంత్రి నారా లోకేష్ అధికార గర్వంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ వాపును చూసి తన బలుపుగా నారా లోకేష్ భ్రమపడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధరణ ఉన్న వైయస్ జగన్‌ను విమర్శించే అర్హత లోకేష్‌కు లేదని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...వైయస్ జగన్ గురించి మంత్రి నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ప్రకాశంజిల్లా కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్రారంభసభ, మంగళగిరిలో పట్టాల పంపిణీ సందర్భంగా లోకేష్ మాట్లాడిన మాటలు చూస్తుంటే... కళ్ళు నెత్తికెక్కి, అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నట్లుగా అర్థమవుతోంది. నారా లోకేష్ తన స్థాయిని తెలుసుకుని మాట్లాడాలి. అడ్డదోవలో ఎమ్మెల్సీగా వచ్చి పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా పనిచేశాడు. ఆ శాఖను భ్రష్టు పట్టించాడు. ఆ తరువాత మంగళగిరిలో పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. రాష్ట్రం అంతా 2019లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలవ్వడానికి లోకేష్ అనుసరించిన విధానమే కారణమంటూ మీ పార్టీలోని నాయకులే విమర్శించారు. తిరిగి 2024లో మంగళగిరిలో నిలబడి గెలిచారు. రాష్ట్రం అంతా 163 సీట్లలో తెలుగుదేశం అభ్యర్థులు గెలిస్తే, అందులో ఒకరుగా చిట్టి రాజా లోకేష్ గెలిచారు. అదే 2019లో 23 మంది టీడీపీ అభ్యర్థులు గెలిచినప్పుడు లోకేష్ ఓటమిపాలయ్యాడు. దీనిని బట్టి ఆయన సత్తా ఏమిటో అర్థం చేసుకోవాలి. అటువంటి నారా లోకేష్, మాజీ సీఎం వైయస్ జగన్ గారి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. సీబీజీ ప్లాంట్ ను తీసుకువచ్చింది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వమే. 2024 ఫిబ్రవరి 14న రిలయన్స్‌తో మా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ రోజు ఆ ప్లాంట్‌ను తానే తీసుకువచ్చినట్లు నారా లోకేష్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. వాస్తవాలను అంగీకరించే ధైర్యం ఆయనకు లేదు. అంత సత్తా ఉంటే దావోస్‌కు వెళ్ళి ఏం తీసుకువచ్చారో ప్రజలకు చెప్పాలి. సీబీజీని అడ్డుకుంటున్నారని లోకేష్ బీరాలు పలుకుతూ, అలా అడ్డుకుంటే వారి పేర్లు రెడ్‌బుక్‌లో ఎక్కిస్తానంటూ హెచ్చరికలు చేస్తున్నాడు.

- చంద్రబాబే ప్రిజనరీ

విజనరీకి ప్రిజినరీకి చాలా తేడా ఉంటుందంటూ అహంకారంతో మాట్లాడుతున్నాడు. విజనరీ అంటే చంద్రబాబు అని చెప్పుకుంటున్నాడు. 53 రోజులు చంద్రబాబు జైలులో ఉన్న విషయం లోకేష్ మరిచిపోయాడు. తండ్రి జైలులో ఉన్నప్పుడు ఢిల్లీకి పారిపోయిన విషయం గుర్తులేదా పసిరాజా? చంద్రబాబు కుమారుడిగానే లోకేష్‌ను అందరూ గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. లోకేష్ అజ్ఞానం గురించి నవ్వుకుంటున్నారు. లోకేష్ ముందు మాత్రమే ఆయనకు మర్యాద ఇస్తున్నారు. ఎందుకంటే లోకేష్ చెబితే తప్ప చంద్రబాబు ఫైళ్ళపై సంతకాలు పెట్టడం లేదు, ఎవరికీ పదవులు ఇవ్వడం లేదు. అందుకే లోకేష్‌ను కాకా పట్టడానికి ఆయన చుట్టూ తిరుగుతూ ఆయనకు భజన చేస్తున్నారు. ఇదంతా నిజమేనని లోకేష్ భ్రమల్లో ఉన్నాడు.

- రెడ్‌బుక్ అంటూ అజ్ఞానపు మాటలు

ఒడ్‌బుక్ గురించి మాట్లాడుతూ "ఒకడు చేయి విరగ్గొట్టుకున్నాడు, ఒకడు గుండెపోటుకు గురయ్యాడు" అని ఎగతాళిగా లోకేష్ మాట్లాడాడు. ఈ రాష్ట్రంలో కళ్ళు తిరిగి పడిపోయిన వారు, గుండెపోటుకు గురైన వాళ్ళంతా నీ రెడ్‌బుక్ వల్లే పడిపోతున్నారా? అజ్ఞానంతో లోకేష్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. వాటిని తగ్గించుకోవాలి. కనీసం మానవీయ కోణం లేకుండా మాట్లాడితే సహించేది లేదు. గుండెపోటు అనేది ఎవరికైనా వస్తుంది. రేపు మీకు కూడా రావచ్చు. అధికారాన్ని చూసి వికట్టాట్టహాస్యం చేస్తున్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పోలీసులు అమలు చేస్తే తప్పేమిటీ అంటూ లోకేష్ ప్రశ్నిస్తున్నాడు. తప్పు చేసిన వారి పేర్లు రెడ్‌బుక్‌లో ఉంటే ఇక వ్యవస్థలు, చట్టాలు ఎందుకు?

- వైయస్ జగన్ ప్రజాధరణను చూసి తట్టుకోగలరా?

'వైయస్ జగన్ ఎవరితోనూ మాట్లాడరు, కార్యకర్తలతో మాట్లాడరు" అని లోకేష్ అంటున్నారు. పులివెందులలో వైయస్ కుటుంబం ఏనాడైనా ఓడిపోయిందా? వైయస్ జగన్ రోడ్లమీదికి వస్తే ఆయనకు వచ్చే ప్రజాధరణను నియంత్రించలేరు. మొన్న మిర్చియార్డ్ కు వైయస్ జగన్ గారు వచ్చినప్పుడు ఎలాంటి స్పందన వచ్చిందో మరిచిపోయారా? ఆయన ప్రజల్లోకి వెళ్ళడం మొదలుపెడితే ఏ విధమైన ప్రజాధరణ ఉంటుందో తెలుసుకోండి. ఎండమావిని చూసి ప్రజలు మోసపోయి తెలుగుదేశంకు ఓట్లు వేశారు. ఈ రోజు ప్రజలు బాధపడుతున్నారు. వైయస్ జగన్ పాలనలో ప్రతినెలా సంక్షేమ పథకాలు వారి చేంతకే వచ్చేవి. నేడు కూటమి ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని వాపోతున్నారు. జగన్ గారు ఒక ప్రైవేటు కార్యక్రమానికి వెడితేనే జనం ప్రభంజనంగా తరలివస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను నిర్ణయించుకుని ప్రజల్లోకి వెళ్ళడం మొదలుపెడితే లోకేష్, చంద్రబాబుకు నిద్రకూడా పట్టదు. అలాంటి ప్రజాబలం ఉన్న వైయస్ జగన్ పై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. అహంకారంతో కన్నూమిన్నూ కానకుండా వ్యవహరిస్తే బుద్ధి చెప్పే సమయం కూడా వస్తుంది. రెండుసార్లు మంగళగిరి నుంచి పోటీ చేసి ఒకసారి లోకేష్ గెలిచాడు. ఓటమి ఎరుగని వైయస్ జగన్ గారి గురించి ఆయన మాట్లాడుతున్నారు. సొంతగా పార్టీని స్థాపించి, అధికారంలోకి వచ్చిన నాయకుడు వైయస్ జగన్.

# ఇసుక కొరత లేకుండా చర్యలు - జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

జిల్లాలో ఇసుక కొరత రానీయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఆయన జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెమీ మెకనైజ్డ్ విధానంలో యంత్రాలతో ఇసుక తవ్వకాల కోసం పర్యావరణ అనుమతులు పొందామని తెలిపారు. పమిడిముక్కల మండలంలో పటమటలంక, పెనమలూరు మండలంలో చోడవరం, తోట్లవల్లూరు మండలంలో నార్త్ వల్లూరు, రొయ్యూరు వంటి 4 కొత్త రీచ్ లను ఎంపిక చేశామన్నారు. వీటన్నిటికీ త్వరితగతిన టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఇసుక తవ్వకాలను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెమీ మేకనైజ్డ్ విధానం ద్వారా వినియోగదారులకు సమృద్ధిగా నాణ్యమైన ఇసుక లభించడంతోపాటు ధరలు తగ్గుతాయన్నారు. రానున్న వర్షాకాలంలో నిర్మాణ అవసరాలకు ఇసుక కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అన్ని ఇసుక స్టాక్ యార్డులలో సమృద్ధిగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, గనుల శాఖ ఏడి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రత, రక్షణే మా ప్రభుత్వ ధ్యేయం: విజయవాడలో వన్ స్టాప్ సెంటర్ ప్రారంభం

### -గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



మహిళల హక్కుల భద్రత, రక్షణకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు.. విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ కొత్త భవనాన్ని గురువారం సాయంత్రం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ లో 11 నుంచి 13 మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ వన్ స్టాప్ సెంటర్ 24 గంటలపాటు బాధిత మహిళలకు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా నిర్మించే భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల రక్షణకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకోసం ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు. మోసగించబడిన మహిళలకి న్యాయపరంగా, కుటుంబపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేలా వన్ స్టాప్ సెంటర్ ఉపయోగపడు తుందన్నారు. ఒక మహిళగా ఇంట్లో చెప్పుకోలేని విషయాలు ఇక్కడ ఉన్న మహిళా అధికారులకు చెప్పుకోవచ్చన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా మహిళలకి రక్షణతోపాటు వారికి అందవలిసిన న్యాయం, ఆసుపత్రి సౌకర్యాలు కల్పించి బాధిత మహిళకు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనికోసం మా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వారు భద్రంగా ఉన్నామని అనుకున్నప్పుడు మాత్రమే వారిని తిరిగి వారి గృహానికి పంపిస్తామన్నారు. గుంటూరులో శక్తి సదన్ మహిళా వసతి గృహాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. వన్ స్టాప్ సెంటర్ లో మహిళలకు సలహాలు, సూచనలు అందిస్తామన్నారు... వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళల, పిల్లల భద్రత మా ప్రభుత్వానికి అతి ముఖ్యమైన అంశాలన్నారు. 5,600 అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 960 మంది సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. బాధిత మహిళలు వన్ స్టాప్ సెంటర్ కు వచ్చి రక్షణ పొందవచ్చని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో మహిళల మీద వేధింపులు, దాడులు ఏం జరిగినా వారికి పూర్తి రక్షణ కోసం ప్రభుత్వం పరంగా వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ మహిళా పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటూ, వైద్యపరంగా, న్యాయపరంగా రక్షణ కల్పిస్తూ సలహాలు సూచనలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి, డైరెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ దాసరి శ్రీలక్ష్మి, డీసీపీ (అడ్మిన్) సరిత తదితరలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు చేరవేయాలి - జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు అర్హులను గుర్తించి వాటి లబ్ధిని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, విద్య, అటవీ తదితర శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమ అభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద పప్పు, బియ్యం మినీ యంత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు జిల్లాకు ఎక్కువ మొత్తంలో యూనిట్లు మంజూరు చేసే విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గుడివాడలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అందులో భూసార పరీక్షల పరికరాలను ఏర్పాటుచేసి రైతులకు సేవలు అందించాలన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మొబైల్ భూసార పరీక్షలకు అవసరమైన వాహనాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ధాన్యంను ఆరబెట్టే యంత్రాల కొనుగోలుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదించామని, వాటిని జిల్లాకు వెంటనే అందించేందుకు వాటికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేనెటీగల పెంపకంపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై ఆసక్తి ఉన్నవారికి అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. అవనిగడ్డలో 39 మంది లబ్ధిదారులకు తేనెటీగల పెంపకం కిట్లను అందించామని, తోట్లవల్లూరులో ఇటీవల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రోత్సహిస్తున్నామని అధికారులు కలెక్టర్కు వివరించారు. కృష్ణా



విశ్వవిద్యాలయంలో ఆక్వా ల్యాబ్ ఏర్పాటుకు యూనివర్సిటీ అధికారులు సంసిద్ధంగా ఉన్నారని, మత్స శాఖ అధికారులు వారితో సమన్వయం చేసుకుంటూ ల్యాబ్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారం తీసుకోవాలన్నారు. అవసరం మేరకు అందుకు సంబంధించిన పరికరాల కొనుగోలుకు అందుబాటులో ఉన్న సిఎస్ఆర్ నిధులను అందిస్తామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకురావాలని, భవిష్యత్తులో ఆక్వా రైతులకు అవసరమైన సేవలు అందించాలని యూనివర్సిటీ అధికారులకు సూచించారు. యూనివర్సిటీతో పాటు అనుబంధ కళాశాలల్లో పీజీ, పీహెచ్డీ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జిల్లా అధికారి నాగరాజా, వ్యవసాయ శాఖ జేడి మనోహర్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ విజయలక్ష్మి, కృష్ణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ ఉష, బయోసైన్సెస్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వై మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సవరణతో వక్ఫ్ భూములకు రక్షణ లేకుండా పోతోంది

## - ఈ సవరణతో ముస్లింల హక్కుల ఉల్లంఘన
## - మైనార్టీల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు
## - ముస్లీంలను దగా చేసిన టీడీపీ, జనసేన
## : మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి,కడప:



రాజ్యాంగ విరుద్ధ ముస్లీం సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు ఇవ్వడం దారుణమని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మండిపడ్డారు. వైయస్ఆర్‌జిల్లా కడప క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బిల్లు ఆమోదంకు సహకరించడం ద్వారా చంద్రబాబు ముస్లిం సమాజానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ముస్లింలను వాడుకుని, ఇప్పుడు వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. లోక్‌సభలో టీడీపీ, జనసేల వైఖరితో ముస్లింలను వంచించారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...వక్ఫ్ సవరణ చట్టానికి తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్ధతు ప్రకటించి మైనారిటీలపై వారికి ఉన్న వ్యతిరేకతను మరోసారి నిరూపించుకున్నాయి. మైనారిటీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఆ రెండు పార్టీలు వాడుకున్నాయి. దేశవ్యాప్తంగా ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా చంద్రబాబు ద్రోహం చేశారు. ఆయన నిజస్వరూపం బయటపడింది. 1995లో బీజేపీతో జతకట్టిన చంద్రబాబు, 2004లో ఓడిపోయిన తర్వాత %-%నా జీవితంలో చారిత్రాత్మక తప్పిదం చేశానని మైనారిటీలకు క్షమాపణలు చెప్పాడు. ముస్లిం వ్యతిరేక బీజేపీతో భవిష్యత్తులో కలిసేది లేదని బహిరంగ సభలో ప్రకటించారు. కానీ 2014లో అవసరం కొద్దీ అదే ముస్లిం వ్యతిరేక బీజేపీతో జతకట్టి అధికారంలోకి వచ్చి ఒక్క మైనారిటీకి కూడా మంత్రిగా అవకాశం కల్పించలేదు. రాష్ట్ర చరిత్రలో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేని ప్రభుత్వాన్ని నడిపిన చరిత్ర చంద్రబాబుది. మళ్లీ 2019 ఎన్నికలకు మూడు నెలల ముందు మైనారిటీల ఓట్ల కోసం ఎన్ఎండీ ఫరూక్‌ను మంత్రిని చేసిన మోసగాడు చంద్రబాబు. 2019లో ఎన్డీఏ నుంచి బయటకొచ్చిన చంద్రబాబు, మళ్లీ అధికారం కోసం 2024లో బీజేపీతో జతకట్టాడు. ఇప్పుడు ముస్లింల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా వక్ఫ్ సవరణ బిల్లుకి మద్దతిచ్చి మైనారిటీలకు వెన్నుపోటు పొడిచాడు. బిల్లును వ్యతిరేకించాలని ఎందరో ముస్లిం మత పెద్దలు చంద్రబాబుని కలిసినప్పుడు వారికి అండగా ఉంటానని, అన్యాయం జరగకుండా చూస్తానని నమ్మించాడు. ఆఖరుకి పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులోనూ మైనారిటీలకు అన్యాయం జరగనివ్వనని, వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తానని మోసపూరిత హామీ ఇచ్చాడు. తెలుగుదేశం పార్టీ వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తుందన్నట్టు నేషనల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయించుకున్నాడు. తీరా చూస్తే ఆ పార్టీ ఎంపీలు బిల్లుకు మద్దతు పలికి మైనారిటీలను తీవ్రంగా వంచించారు. టీడీపీ సపోర్టుతో నడిచే కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉంది. చంద్రబాబు తలచుకుంటే ఈ బిల్లు చట్టంగా మారే అవకాశమే ఉండేది కాదు. అయినా చంద్రబాబు ముస్లింల మనోభావాలను కాలరాసేలా తన ఎంపీలతో బిల్లుకు మద్దతు పలికారు.

- మైనార్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చలేదు

ఈ బిల్లు మైనార్టీలకు ఏ విధంగా లబ్ధి చేకూరుస్తుందో చంద్రబాబు చెప్పాలి. చంద్రబాబు సీఎం అయ్యాక మైనారిటీలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. మౌజన్లు, ఇమామ్‌లకు ఇవ్వాల్సిన 6 నెలల గౌరవ వేతనాలు పెండింగ్‌లో పెట్టాడు. 50 ఏళ్లు దాటిన మైనారిటీలకు పింఛన్లు ఇస్తానని చెప్పాడు. దుల్హన్ పథకం కింద పెళ్లి కుమార్తెకు రూ. లక్ష సాయం చేస్తానని చెప్పాడు. మైనారిటీలకు రూ. 5లక్షల రుణాలు ఇప్పిస్తానని చెప్పాడు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు రూ. లక్ష ఇస్తామని చెప్పాడు. వీటిలో ఏ ఒక్క హామీని కూడా ఈ పది నెలల్లో చంద్రబాబు అమలు చేసిన పాపాన పోలేదు. 2024లో హజ్ యాత్రకు వెళ్లిన ఏ ఒక్కరికీ రూపాయి కూడా సాయం చేయకపోగా విజయవాడ గన్నవరం ఎంబార్కేషన్ సెంటర్ రద్దు చేసేలా చర్యలు తీసుకున్నాడు. మసీదుల నిర్వహణకు నెలకు రూ. 5 వేలు ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు.

- మైనార్టీలకు పెద్దపీట వేసిన వైయస్ఆర్‌సీపీ

రాష్ట్రంలో మైనారిటీలకు న్యాయం చేసిన వారు ఎవరైనా ఉన్నారంటే అది దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి, ఆ తరువాత అదే ఒరవడిని కొనసాగించిన వైయస్ జగన్ మాత్రమే. వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీలను రాజకీయంగా ప్రోత్సహించింది. నలుగుర్ని ఎమ్మెల్యేలుగా మరో నలుగురిని ఎమ్మెల్సీలుగా చేసిన ఘనత వైయస్ జగన్‌దే. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా పదవిని మైనారిటీలకు ఇచ్చారు. సమైక్య రాష్ట్రంలో కూడా ఏనాడూ మండలిలో నలుగురు మైనారిటీలకు అవకాశం ఇవ్వలేదు. జకియా ఖానంను శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్‌గా నియమించారు. అనేకమందికి రాష్ట్ర స్థాయి చైర్మన్ పోస్టులు, డైరెక్టర్ పదవులు ఇచ్చి ప్రోత్సహించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా గత ఐదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమం కోసం రూ. 26 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. జగన్ హయాంలో మైనారిటీలకు జరిగినంత రాజకీయ లబ్ధి దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. తెలుగుదేశం పార్టీలో ఉన్న మైనారిటీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తమ పదవులకు, పార్టీకి రాజీనామా చేసి బయటకు రావాలి. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చి ముస్లింల గొంతు కోసిన టీడీపీలో కొనసాగితే రాబోయే రోజుల్లో మిమ్మల్ని ముస్లిం సమాజం వెలివేస్తుందన్ని హెచ్చరిస్తున్నని అంజాద్ బాషా అన్నారు.

# 2 లక్షల విలువైన ట్రాన్స్ఫార్మర్ లో రాగి తీగల చోరీ

ప్రజాభూమి ఆలమూరు (కోనసీమ)

మండలంలోని జన్నాడ గ్రామ పరిధి లంక పొలాల్లో గోదావరి నది ఏటిగట్టు సమీపాన రైతుల మోటార్లకు విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్కో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లో బుధవారం అర్ధరాత్రి రాగి తీగలు చోరీకి గురైనట్లు స్థానిక రైతులు తెలిపారు. ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందించేందుకు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఆ శాఖ అధికారులు ఇటీవల నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారన్నారు. అయితే గురువారం ఉదయం వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసి దానిలోని రాగి తీగలను చోరీ చేసినట్లు గుర్తించమన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ సుమారు 2 లక్షల




రూపాయల విలువ ఉంటుందని స్థానిక లైన్మెన్ తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుని, ఆ ప్రదేశంలో మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజా భూమి,జీలుగుమిల్లి



సర్వేపల్లి రాధ కృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ

ప్రభుత్వ జూనియర్ కళాశాల జీలుగుమిల్లిలో గ్రామ తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకుల ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పాఠ్య పుస్తకాల చేశారు. జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తూ విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు వీటిని పంచడం గొప్ప శుభపరిణామం అని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాము పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందిస్తూ సక్రమ రీతిలో ప్రభుత్వం అందించిన ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గద్దె సుబ్రహ్మణ్యం నోట్ బుక్స్ ను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ఈ పాఠ్యపుస్తకాలను చదివి మంచి మార్కులతో కృతార్థులు కావాలని అన్నారు. సీనియర్ బిజెపి నాయకులు కొండపల్లి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా పూర్ణాహుతి కార్యక్రమం

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం ఆడమల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కంచి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి ఆలయంలో ఉగాది ఉత్సవాలు గురువారంతో ముగిసాయి. ఇందులో భాగంగా ఉదయం పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని హెూమ కార్యక్రమాల దగ్గర పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## ఇళ్ల అప్పారావు కాపు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రజాభూమి, జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఇళ్ల అప్పారావు కాపు తమ్ముడు ఇళ్ల వరహాలు ఇటీవల జై కొత్తూరు వద్ద ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు జనపరెడ్డి బాబు, జె.కొత్తూరు సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, ఘజి%శీ%గం సత్తిబాబు దోమల గంగాధర్ చదలవాడ బాబి బండారు రాజా జాన్ వెస్లీ ఉయ్యూరు నాని దుమ్మ శీను తదితరులు పరామర్శించారు. .ఇళ్ల వరహాలు మృతి తీరని లోటుని ఆయన కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరహాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తమ్ముడి మృతి పట్ల అప్పారావు కాపును వివరాలు అడిగి తెలుసుకున్నారు...

## మత స్వేచ్ఛను హరించేందుకే వక్ఫ్ సవరణ బిల్లు

### -బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి-కాంగ్రెస్ నాయకులు డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చి మైనార్టీలను అణచి వేసే కుట్ర చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. వక్ఫ్ సవరణ చట్టం 2025 బిల్లును వెంటనే ఉపసంహ రించుకోవాలి డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు నల్ల రిబ్బన్ లు కట్టుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ఇందిరమ్మ సర్కిల్ లో నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి నిరసన తెలిపి తహసీల్దార్ వెంకటేశుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని, పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే దేశానికి బ్లాక్ డే అని అన్నారు. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే చర్యగా పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగమని, వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 25 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నా మోడీ పట్టించుకోలేదని విమర్శించారు. ముస్లిం మైనారిటీల భద్రత, మనోభావాలు, వారి ఆస్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఆ బిల్లును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సుధాకర్, పిసిసి సభ్యులు శ్యాంకిరణ్, హనుమంతరాయప్ప, కలేం, యూత్ కాంగ్రెస్ అంజి, ఫిరోజ్, జియా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమార్టం నిర్వహించాలని నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇసుక దిబ్బపడి మృతి చెందిన యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని గురువారం రాత్రి బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రి ప్రధాన గేటు ముందర నిరసన వ్యక్తం చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించకుండా వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని గేటు వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు గురువారం పెన్నా నదిలో ఇసుక దిబ్బపడి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే చికిత్స అనంతరం కొంతసేపటికే మృతి చెందాడు. హేమంత్ కుమార్ మృతి చెందడంతో శవాన్ని పోస్టుమార్టం గదికి తరలించారు. అయితే సాయంత్రం 6 గంటలైనా శవానికి పోస్టుమార్టం నిర్వహించకుండా ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పెద్దిరెడ్డి పల్లి గ్రామస్తులు ఆరోపించారు. దీంతో ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిలో బైఠాయించి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ల నిర్లక్ష్య వైఖరి నశించాలి, మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించాలని దాదాపు గంటపాటు ఆందోళన వ్యక్తం చేయడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టడానికి ప్రయత్నించగా ఆందోళనకారులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించి నిరసన కార్యక్రమం విరమింప చేశారు.

## బైకుపై పెట్రోలు పోసి తగులబెట్టిన దుండగుడు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం సమీపంలోని సూదాపాలెం గ్రామంలో మట్టపర్తి కృష్ణ ఇంటివద్ద బైకుపై పెట్రోలు పోసి నిప్పు పెట్టారు. అమలాపురం పురంనకు చెందిన రౌడీ షీటర్ కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించి అల్లరి చేసాడని స్వయంగా ఆతని బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదచేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఉప్పలగుప్తం ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన కోరుకొండ భక్తులు.

- గత ఐదు ఏళ్ల క్రితం శ్రీరామగిరి దేవాలయానికి గోటి తలంబ్రాలను అందించారు.
- భద్రాచల రామాలయానికి గత13 సంవత్సరాలుగా తలంబ్రాలను అందిస్తున్న కోరుకొండ భక్తులు.
- తమకువున్న రామ భక్తిని చాటుతున్న కోరుకొండకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం.
- ఐదు రాష్ట్రాలకు చెందిన 4 వేల మంది మహిళా భక్తులు ఈసారి 800 కిలోల గోటి తలంబ్రాలను సిద్ధం చేశారు.
- ఫిబ్రవరిలో అయోధ్యలో జరిగిన స్వామివారి కల్యాణానికి తలంబ్రాలు పంపాం.
- ఒంటిమిట్ట రామాలయానికి కూడా గోటి తలంబ్రాలు పంపిస్తాం.







ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి బుధవారం రాత్రి 10 గంటలకు కోరుకొండ కల్యాణ అప్పారావు బృందం స్వయంగా వచ్చి రాముల వారి గుడిలోకి వచ్చి స్వామివారిని దర్శించుకొని గోటి తలంబ్రాలను అందజేసి వెళ్లారు. గతంలో ఐదు సంవత్సరాల క్రితం ఈ బృందం శ్రీరామగిరి దేవాలయానికి గోటి తలంబ్రాలను అందించారు, మళ్ళీ ఈ సంవత్సరం ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు చొరవతో కోరుకొండ కల్యాణ అప్పారావు బృందం ఈ గోటి తలంబ్రాలను వారే స్వయంగా వచ్చి అందించి వెళ్లారు. అదేవిధగా భద్రాచలంలో ఏప్రిల్ 6న జరగనున్న సీతారాముల కల్యాణానికి ఈ కోరుకొండకు చెందిన భక్తులు కోటి గోటి తలంబ్రాలను సమర్పించారు. శ్రీ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో గత13 సంవత్సరాలుగా భద్రాచల రామాలయానికి గోటి తలంబ్రాలను అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కల్యాణ అప్పారావు తెలిపారు. ఈ గోటి తలంబ్రాల కోసం వరి పంటను ప్రత్యేకంగా పండించి, వాటిని మా మహిళా భక్తులతో వలిపించి తాయారు చేస్తామని అన్నారు. తలంబ్రాలకోసం మేము పండించే పంట విధానం ఎలా ఉంటుందంటే దేవతామూర్తుల వేషధారణలతో వడ్లను నాటి పంటను పండించి, వరి కోత కోసిన అనంతరం ఆ ధాన్యాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన 4 వేల మంది మహిళా భక్తులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈసారి 800 కిలోల గోటి తలంబ్రాలను సిద్ధం చేసినట్లు వివరించారు. సిద్ధం చేసిన ఈ ఎనిమిది వందల కిలోల గోటితలంబ్రాలను ఫిబ్రవరి నెలలో అయోధ్యలో జరిగిన రాముల వారి కళ్యాణానికి 200 కిలోల గోటి తలంబ్రాలను అందించామని, అదేవిధంగా భద్రాచలం కి 200 కిలోల గోటి తలంబ్రాలు అందించామని, శ్రీరామగిరి ఆలయానికి దాదాపు 25 కిలోల తలంబ్రాలను పంపిణీ చేశామని, అలాగే ఒంటిమిట్ట రామాలయానికి కూడా 200 కిలోలు వరకు పంపిణీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా మండలాల్లో ఉన్న పలు రామాలయాలకు ఒక్కో రామాలయానికి అరకేజీ చప్పున గోటి తలంబ్రాలు చొప్పున పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ వాడినా రవాణా చేసినా నష్టపోతారు

### -జిల్లా ఎస్పి జి బిందు మాధవ్

ప్రజా భూమి గండేపల్లి .






గండేపల్లి మండలం నారంపాలెం ఆదిత్య యూనివర్సిటీ నందు సైబర్ క్రైమ్ అవేర్నెస్ డ్రగ్స్ వద్దు బ్రో మరియు శక్తి యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదిత్య కు విచ్చేసిన ఎస్పి జి బిందు మాధవ్ కు యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి,ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి,డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్ లు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి బిందు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడినా,రవాణా చేసిన చాలా నష్టపోతారన్నారు.విద్యార్థులందరూ ఈ విషయం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు.డ్రగ్స్ తీసుకున్న,కలిగి ఉన్న,రవాణా చేసినట్లు దొరికిన విద్యార్థులు ఎటువంటి కఠినమైన శిక్షలు ఎదుర్కోవలసిఉంటుందో సెక్షన్ లతో సహ వివరించారు.ఏ విద్యార్థి అయినా డ్రగ్స్ కేసులో నేరం రుజువైతే అతనికి చట్టరీత్యా కఠినమైన శిక్షలు అనుభవించ వలసి ఉంటుందన్నారు. ఎంతోఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోవలసి వస్తుంది అని తెలిపారు.శక్తి యాప్ గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని విపత్కర సంఘటనలు ఎదురైన పుడు కేవలం మొబైల్ ను షేక్ చేయడం ద్వారా పోలీస్ అధికారులు రక్షణ లభిస్తుంది అని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ శక్తి ఆప్ ను డౌన్ లోడ్ చేసుకోవా లన్నారు. ఎస్పీ బిందు మాధవ్ ను ఆదిత్య యాజమాన్యం తరపున దుశ్శాలువా జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి సిఆర్ రాజు,ఎస్ బిడిఎస్ పి శ్రీరామ్ కోటేశ్వరరావు,ట్రైనింగ్ డిఎస్పి సిహెచ్ జీవన్,జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగబాబువివిధ విభాగాధిపతులు,ఇతర అధ్యాపకసిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాపు తొలగించాలని డిమాండ్ చేస్తు మహిళల ధర్నా

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాచవరం ప్రధాన రహదారిని ఆనుకొని దళిత వాడల మధ్య ఏర్పాటు చేసిన బ్రాందీ షాపు ను తొలగించాలని డిమాండ్ చేస్తు దళిత మహిళలు ధర్నా చేపట్టారు. గురువారం బి ఎస్ పి నాయకులు వీరికి మద్దతు తెలిపారు. పలుమార్లు అధికారులు వద్దకు వెళ్లిన స్పందన కరువైందని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మహిళలు స్పష్టం చేసారు. తక్షణమే బ్రాందీ షాపు తొలగించాలని అంతవరకు ఆందోళన విరమించమన్నారు. అంబేద్కర్ విగ్రహం చెంతనే బ్రాందీ షాపు ఏర్పాటుచేయడం సహించరాని నేరమన్నారు. భారతదేశంలో మహిళలకు స్వేచ్ఛనిచ్చిన మహనీయుని విగ్రహం వద్ద వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేసారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. న్యాయం జరిగే వరకు ధర్నా విరమించేది లేదని మహిళలు భీష్మించారు. ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేసారు.

## 2024 -25 ఆర్థిక సంవత్సరం డ్వామా ప్రగతి నివేదిక - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024 -25 ఆర్థిక సంవత్సరం ప్రగతి నివేదిక జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో విడుదల చెయ్యడం జరిగింది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని 1,00,247 కుటుంబాలలోని 1,32,954 మంది ఉపాధి హామీ కూలీలకు 51,88,790 పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఉపాధి హామీ కూలీలకు రూ. 131 కోట్ల మేర వేతనముల రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద ఎస్సీ కుటుంబాలకు 18.67 లక్షల పని దినాలు , ఎస్టీ కుటుంబాలకు 1.02 లక్షల పని దినాలను కల్పించి నట్లు తెలియ చేశారు. ఒక్కొక్క పని దినానికి సగటున రోజువారీ వేతనం గా రూ.255 లు చొప్పన చెల్లించడం జరిగిందన్నారు.

2024 -25 ఆర్థిక సంవత్సరం లో 100 రోజులు పని దినాలు 11,754 కుటుంబా లకు కల్పించడం జరిగిందన్నారు. లేబర్ బడ్జెట్ 102.శాతం తో రాష్ట్రంలో 06వ స్థానం లో తూర్పు గోదావరి జిల్లా నిలిచిందని తెలిపారు.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం లో సగటు దినసరి వేతనం 290 రూ. లు నుండి 300 రూ,,లు పొందే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు

తూర్పు గోదావరి జిల్లా ప్రగతి పై వివరాలు తెలియ చేస్తూ..

పల్లె పండుగ (మెటీరియల్ నిధులు)

సి.సి. రోడ్ల నిర్మాణాలు జిల్లాలో 149.50 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను రూ.72 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. సిమెంట్ రోడ్ల నిర్మాణం లో జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానం లో ఉన్నది.

పశువుల షెడ్ల నిర్మాణం

పాడి రైతులకు సంబంధించి 583 పశువుల షెడ్లను రూ.09.85 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. పశువుల షెడ్ల నిర్మాణం లో జిల్లా రాష్ట్రం లో 07 వ స్థానం లో ఉన్నది.

పండ్ల తోటల పెంపకం

జిల్లాలోని 373 మంది సన్న, చిన్న కారు రైతులకు 643.50 ఎకరములలో రూ.87.90 లక్షల వ్యయంతో పండ్ల తోటల పెంపకం ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టడం జరిగింది. పండ్ల తోటల పెంపకంలో రాష్ట్రంలోనే తూర్పు గోదావరి జిల్లా ప్రథమ స్థానం లో ఉన్నదన్నారు.

ఫారం పాండ్లు ( సాగునీటి చెరువులు)

2024 -25 ఆర్థిక సంవత్సరం లో 112 ఫారం పాండ్లను రూ.55 లక్షల వ్యయం తో పూర్తి చేయడమైనది. ఫారం పాండ్లు నిర్మాణం లో జిల్లా 06వ స్థానం లో నిలిచిందన్నారు.

చెరువుల పూడిక తీత పనులు ఈ మూడు నెలల కాలంలో అన్ని మండలములలోను కలిపి 392 చెరువులలో పూడిక తీయుటకు ఇప్పటికే పరిపాలన ఆమోదం మంజూరు చేసాము. జూన్ నెలలో వర్షాలు పడే నాటికి ఈ పనులన్నీ పూర్తీ చేసే విధంగా లక్ష్యములను నిర్దేశించుకోవడం జరిగింది.పైన తెలిపిన 5 అంశములను " పంచ ప్రాధాన్యములు" గా నిర్దేశించుకుని ఈ మూడు నెలలు (ఏప్రిల్, మే, జూన్) ఉపాది హామీ పనులు చేపట్టాలని అన్ని మండలములములోని ఉపాధి హామీ సిబ్బంది ని సమాయాత్తం చేయడం జరిగింది. లక్ష్యం మేరకు ఈ పనులను పూర్తీ చేయడం ద్వారా జిల్లాలో ఉపాధీ హామీ వేతనదారులకు పని కల్పించడం జరుగుతుంది.

జిల్లా ప్రాధాన్యాలు

స్మశాన వాటికలనందు అభివృద్ధి పనులు

జిల్లాలోని స్మశానవాటికలను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ప్రాధాన్య కార్యక్రమంగా చేపట్టుటకు గాను అక్టోబర్ 2024 లో ప్రతిపాదనలు కమిషనర్ పి.ఆర్ అండ్ ఆర్.డి వారికి పంపిన పిదప, 2025-26 ఆర్థిక సంవత్సరం స్మశాన వాటికలు అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రభుత్వం వారి నుండి అనుమతి రావడం జరిగింది. మండలమునకు మూడు చొప్పన ప్రతిపాదనలు వచ్చినవి. ఈ పనులను ఒకొక్క స్మశాన వాటికకు సుమారు రూ.15.00 లక్షల అంచనా వ్యయంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో పనులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రతీ గర్భిణి స్త్రీ ఆరోగ్యకరమైన పౌష్టి కాహారంతో పాటు ఎప్పటికపుడు ఆరోగ్య నియమాలు పాటించడం ద్వారా సహజ ప్రసవం జరుగుతుందని అర్బన్ సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు. స్థానిక సీహెచ్సీలో గురు వారం గర్భిణులు ఆరోగ్యపరంగా తీసుకోవ లసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వ హించారు. గర్భందాల్చిన మహిళలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవటమే కాకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు సూచనల మేరకు మంచి పోషక విలువులు కలగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకూ సీజేరియన్ లేకుండా సహజ ప్రసవం జరిగేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా. హారిక, మరియు సిబ్బంది పాల్గొన్నారు

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల ఏలేశ్వరంలో శాంతియుత ర్యాలీ







ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల పాస్టర్ ఫెలోషిప్, సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో గురువారం శాంతియుత ర్యాలీ చేశారు .తొలుత తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, జరిగిన ఘటనపై ప్రభుత్వం న్యాయవిచారణ చేపట్టాలన్నారు. ప్రవీణ్ పగడాల మృతిని రోజురోజుకు పలు రకాలుగా సామాజిక మాధ్యమాలలో చూపిస్తున్నారని, అలా చూపించడం వల్ల క్రైస్తవులు మనోవేదనకు గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ లూథరన్, పట్టణ మండల అధ్యక్షులు, కే ప్రశాంత్ కుమార్, కే సుదర్శన్ డేవిడ్ రాజ్,వి. వత్సలరావు,బి.సుమలత,కే. రవికుమార్,ఎం.సుజాత,ఎం. త్రిమూర్తులు,కుంపట్ల పాల్ ప్రసాద్,జే. రాజు,కే మోహన్ రావు,సి ఆర్,పట్టణ మండల పాస్టర్స్,సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వాగు గున్నబాబుకి ఘన సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా వాగు గున్నబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గున్నబాబును ఏలేశ్వరం మండల ఆర్యవైశ్య సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు గున్నబాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వూర నానాజీ,మాటూరు సూరిబాబు, పులవర్తి శీను,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్న దళిత వైసీపీ నాయకులు పార్టీలో ఆహ్వానం పలికిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం గోకివాడ గ్రామం,జగపతిరాజపురం చెందినాబూత్ కన్వీనర్ శ్రీ మడికి రవి ఆధ్వర్యంలో వైసిపి కి చెందినా దళితలు, వార్డు మెంబెర్ గాందరపు లక్ష్మణరావు మిత్ర బృందం సుమారుగా 30 మంది దళిత యువత వై. సి. పి. పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ వీరి అందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించడం జరుగుతుంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వం మెచ్చి, అదే విధంగా పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై రావడం జరిగిందని తెలిపారు. వీరికి ఏ కష్టం వచ్చిన, ఏ ఇబ్బందులు ఉన్న తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు సకుమళ్ళ గంగాధర్ రావు, గ్రామాకమిటీ అధ్యక్షులు నామ పద్దరాజు, నామ లక్ష్మీనారాయణ, గాందారపు లక్ష్మణ రావు, మడికి బాబ్జి మరియు ఎలుబండి వెంకటరమణ, నుతాటి ప్రకాష్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

రైతు సంక్షే మమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో కిర్లంపూడి మండలం వ్యవసాయ అధికారిని జోకా అమృత ఆధ్వర్యంలో రైతు జొన్నాల స్వామికి పవర్ టీ ల్లర్ (చిన్న ట్రాక్టర్) రైతులకు ఉచితంగా మినుముల విత్తనాలు విబిఎన్ 8 రకం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రై తాంగానికి సహకారం అందించేందుకు ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేస్తే రైతుకు అన్ని విధాల లాభసాటి అవుతుందనే ఉద్దేశంతో ఆధునిక యంత్రాల పంపిణీ కూటమి ప్రభుత్వంలో మాత్రమే జరుగుతుందని గత వైసిపి ప్రభుత్వం ఎక్కడ ఆధునిక యంత్రాలు పంపిణీ చేసిన దాఖలు లేవని అన్నారు. ఈరోజు రైతుల కోసం మినీ గోకులం షెడ్లు, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, చదరం చంటి బాబు, వీరం రెడ్డి కాశిబాబు, నీలం శ్రీను, తూము కుమార్, దేవరపల్లి మూర్తి, గుడాల రాంబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుర్ల చిన్నబాబు, జ్యోతుల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, సేనాపతి చెల్లారావు, కంచుమర్తి రాఘవ, పాఠం శెట్టి రవి, బో దిరెడ్ల సుబ్బారావు తామరాడ ఎంపీటీసీ గోకాడ రాజా, పంచాది నానాజీ, కరణం బోరయ్య తదితరులు పాల్గొన్నారు.





## సోమరాయం పేటలో గోకులం షెడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టింది. మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేటలో గురువారం రైతు కాళ్ల సత్య లోకేష్ కు సంబంధించిన గోకులం షెడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించింది అనిమినీ గోకులం షెడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇస్తున్నామని అన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోంది. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అని నియోజకవర్గంలో వందల సంఖ్యలో రైతులు ముందుకు వస్తున్నారని ప్రభుత్వ నిధులను బట్టి రైతులకు గోకులం షెడ్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటిబాబు, తూము కుమార్, పెనగంటి బాబ్జి, పిలా మహేశ్వరరావు, పాటంశెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కంచుమర్తి రాఘవ, అధిక సంఖ్యలో రైతులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### ఎన్నికైన నూతనకార్యవర్గం ప్రెసిడెంట్ గుంపున దొరబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వ కలయిక

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట గోకవరం రోడ్డు లోగల శ్రీలక్ష్మి గణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. యూనియన్ ప్రెసిడెంట్ గా గుంపన దొరబాబు, వైస్ ప్రెసిడెంట్ ద్వారా సత్తిబాబు ఆధ్వర్యంలో స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో యూనియన్ మరింత పాటిష్టంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ట్రెజరర్ యల్ల శ్రీను, భాస్కరరావు, పడాల నూకరాజు, శ్యామ్, గోవిందపురం శివ, కందికట్ల నాగు, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ఘనంగా ఆరవ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా భూమి జగ్గంపేట






జగ్గంపేట రావులమ్మ నగర్ లోని గల భాష్యం స్కూల్లో బుధవారం ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా తమను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాష్యం పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తున్నారని తెలియ జేశారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో మానసికఉత్సాహం కలుగుతుం దన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,పిరమిడ్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పెద్దనాపల్లి వద్ద ఏలేరు కాలువలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామం వద్ద ఏలేరు కాలువలో బుధవారం సాయంత్రం స్నానానికి దిగి ప్రమాదవశాత్తు కాలుజారి దేవర జీవన్ కుమార్(19) ,మొల్లి వీర వెంకట దుర్గా ఎలియాస్ తరుణ్(19) నీటిలో మునిగిపోయి మృతి చదినట్లు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపారు. మృతుల బంధువులు, పోలీసులు అందించిన వివరాల ప్రకారం,జగ్గంపేట గ్రామానికి చెందిన దేవర జీవన్ కుమార్ ,మొల్లి వీర వెంకట దుర్గా తో కలిసి మొత్తం ఏడుగురు వీరందరూ తాపీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. తాపీ పని అనంతరం జగ్గంపేట నుంచి బయలుదేరి పెద్దనాపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఏలూరు కాలువలో దిగి స్నానం చేయుచుండగా ప్రమాదవశాత్తు దేవర జీవన్ కుమారు, మొల్లి వీర వెంకట దుర్గా ఎలియాస్ తరుణ్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లుగా తరుణ్ తండ్రి అయిన మొల్లి రాంబాబు ఏలేశ్వరం పోలీసులకు బుధవారం రాత్రి రిపోర్టు ఇవ్వగా ఏలేశ్వరం ఎస్ఐ గారు కేసు నమోదు చేసి చనిపోయిన ఇరువురిని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మిగిలిన ఐదుగురు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈమెకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపారు.

## తామరాడలో సేనాపతి హరికృష్ణ జ్ఞాపకార్థం 10 లక్షలతో సురక్షిత మంచినీటి ఉచిత పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట





కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో కీర్తిశేషులు సేనాపతి హరికృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారుడు సేనాపతి చెల్లారావు సునీత దంపతుల10 లక్షల ఆర్థిక సహాయంతో సురక్షిత మంచినీటి ఉచిత సరఫరా కేంద్రాన్ని నిర్మించారు. ఈ ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓవర్ హెడ్ ట్యాంక్ కు నూతన మెట్లను నిర్మించారు. ఈ మెట్లను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సేనాపతి చెల్లారావు మాట్లాడుతూ పుట్టిన ఊరికి ఏదో ఒక సేవ కార్యక్రమం చేయాలని 10 లక్షల రూపాయలతో బోరు, బిల్డింగ్, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసి గ్రామంలో ప్రజలందరికీ ఉచితంగా సురక్షిత మంచినీరు సర్ఫ చేయాలని ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు. మా అభిమాన నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, తుమ్మలపల్లి రమేష్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనుకుల శ్రీకాంత్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, చదరం చంటి బాబు, వీరం రెడ్డి కాశిబాబు, నీలం శ్రీను, తూము కుమార్, దేవరపల్లి మూర్తి, గుడాల రాంబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుర్ల చిన్నబాబు, జ్యోతుల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, కంచుమర్తి రాఘవ, పాఠం శెట్టి రవి, బో దిరెడ్ల సుబ్బారావు తామరాడ ఎంపీటీసీ గోకాడ రాజా, పంచాది నానాజీ, కరణం బోరయ్య తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకి అండగా నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి

### బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్

ప్రజా భూమి ప్రత్తిపాడు





ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా ఇండ్లు దగ్ధమైన రెండు కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు.గ్రామానికి చెందిన మొగిలి కృష్ణ,మొగిలి పెద్ద సత్తిబాబులకు చెందిన రెండు తాటాకిల్లులు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ రెండు కుటుంబాలు ఇంట్లో లేని సమయంలో సంఘటన జరగటంతో బాధితులకు నిలువ నీడతో పాటు కట్టుబట్టలుకు కరువయ్యారు.ఈ నేపథ్యంలో ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆ రెండు కుటుంబాలకు 50 కేజల బియ్యంతో పాటు ఒక్కొక్కరికి 10,000 రూపాయల చొప్పున 20 వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న బాధిత కుటుంబాలను ఏ ప్రభుత్వ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.బాధితులకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి వారిని అన్ని విధాలగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామిశెట్టి దొరబాబు,గంటా గంగబాబు,కోలా తాతబాబు, యాళ్ల ఏసుబాబు, ముదునూరి సీతారామరాజు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 5న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి హిందూపురం టౌన్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని బాలాజీ థియేటర్ రోడ్డులో ఉన్న రోటరీ క్లబ్ హాలులో ఉదయం 9:00 నుండి ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. పరీక్షలు అనంతరం అవసరమైన బాధితులకు కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి లో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్లములకు ఆధునిక ఆపరేషన్, మెల్లకన్ను ఆపరేషన్, రెటీనా, కార్నియా, గ్లూకోమా, టెరీజియం ఆపరేషన్ లతోపాటు కంటి ప్లాస్టిక్ సర్జరీ, చిన్నపిల్లల కంటే చికిత్స, కంటి నరముల చికిత్స, కాంటాక్ట్ లెన్స్ ఇతర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీరామనవమి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకుందాం
### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో శ్రీరామనవమి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకుందామని, ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. శ్రీరామనవను ఉత్సవాల నేపథ్యంలో గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శాంతి సంఘ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం, లంకాదహనం తదితర పూజలు పెద్ద ఎత్తున జరుగుతాయని, ఎటువంటి ఇబ్బంది లేకుండా పూజలు, కార్యక్రమాలు జరిగేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ఎలాంటి గొడవలు, దొంగతనాలు జరగకుండా చూడాలని పోలీసు శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణా దారుడు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమ మద్యం రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచి గురువారం అక్రమ మద్యం రవాణా దారుడిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం నుండి తూముకుంట కు వెళ్ళే రహదారిలో సూగూరు గేట్ నందు ఓ వ్యక్తి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రసాద్ వర్మ బజాజ్ ద్విచక్ర వాహనంపై 288 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం (30 లీటర్లు) రవాణా చేస్తుండడంతో అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ సునంద, ఎస్ఐలు సత్యనారాయణ, పృథ్వీరాజ్, ఫరూక్, కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, అంజి, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ఉన్న ప్రతి ఒక్కరూ పోలీసులే..
### -విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళిన బాధ్యత మీదే -అవగాహన సదస్సులో డి.ఎస్.పి మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మహిళలు, విద్యార్థినీలు ఉపయోగించే ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ లో శక్తి యాప్ ఉన్న ప్రతి ఒక్కరూ పోలీసులేనని డి.ఎస్.పి మహేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వన్ టౌన్ స్టేషన్ లో మహిళా పోలీసులకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ పై మహిళా పోలీసులు విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో ఈ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఇన్స్టాల్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థినిలకు యాప్ గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థలను సందర్శించే సమయంలో మహిళా పోలీసులు బృందాలుగా ఏర్పడి విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులకు సమగ్రంగా యాప్ పనిచేసే విధానంపై వివరించాలన్నారు. వీరితో పాటు మీరు విధులు నిర్వహించే సచివాలయాల పరిధిలో మహిళలకు సైతం యాప్ వినియోగంపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ఇన్స్టాల్ తీసుకుని విధంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతోపాటు అత్యవసర సమయంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి ఆప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయాలో ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. అందరూ సమన్వయం చేసుకొని ప్రతి ఒక్కరూ శక్తి ఆప్ ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజురోజుకు కలుషితమవుతున్న పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు అందరూ కృషి చేద్దామని జనవిజ్ఞాన వేదిక హిందూపురం జోన్ కమిటీ సభ్యులు గంగాధర్ సూచించారు. గురువారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూముకుంట చెక్ పోస్ట్ పాఠశాలలో పర్యావరణం, అడవుల అభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విరివిగా మొక్కలను నాటడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఇష్టారాజ్యంగా అడవులను నరికి వేయడం వల్ల వన్యప్రాణులు జనసంచారంలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తూముకుంట ప్రాంతం పారిశ్రామిక వాడలో ఉండడంతో తప్పనిసరిగా కాలుష్య నివారణకు పెద్ద ఎత్తున మొక్కలను నాటి వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8న అనంతపురము జిల్లా పరిషత్ హాల్ నందుజరిగే హార్టికల్చరల్ రాష్టసధస్సును జయప్రదం చేయండి.

### రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.టి. రామాంజనేయులు

ప్రజాభూమి, పుట్లూరు.



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రము లోని బస్టాండ్ సర్కిల్ సమీపంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వీటి రామాంజనేయులు మరియు రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ , రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.గోపాల్ కృష్ణ చంద్రశేఖర యాదవ్ లు మాట్లాడుతూ వెనుక బడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంప కాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వము చెప్పడం జరిగింది అందులో భాగంగా అనంతపురము జిల్లాను హార్టికల్చర్ హబ్ కు విస్తృతంగా నిధులు విడుదల చేయాలని అనంతపురం జిల్లా మెట్ట ప్రాంతం అందుకోసం నీటి తడులు తట్టుకునే పండ్ల మొక్కలను అభివృద్ధిచేయాలి, ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు ధర లేక మరోపక్క కోల్డ్ స్టోరేజ్ లులేక పంటలు గిట్టుబాటు లేకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నది మరోపక్క దళారుల వ్యవస్థ అధికమవుతున్నది అందు కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపైడ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరవుతున్నారు అందుకోసంఈ నెల 8వ తారీఖున జిల్లాకేంద్రములోని జిల్లా పరిషత్ హాల్ నంధు జరిగే రాష్ట్రస్థాయి హార్టికల్చరల్ సధస్సుజరుగుతుందికావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు వచ్చి సదస్సులో సలహాలు, సూచనలు ఇచ్చి సధస్సును జయప్రదం చేయ వలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణుడు యాదవ్ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి చంద్రశేఖర యాదవ్, నాయకులు పి. వెంకటరాముడు,అంకిరెడ్డి, ఓబుళరెడ్డి, రైతులు చిన్న కుళ్ళాయప్ప, సురేష్ రెడ్డి, అంకిరెడ్డి, కేశవరెడ్డి, కాటమయ్య, సుబ్బారాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలోనే బీసీ విలేకరిపై దాడికి యత్నం! దాడిని ఖండించిన జిల్లా బెస్త సేవా సంఘం

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



బీసీ సంక్షేమ శాఖమంత్రి సవితమ్మ సొంత నియోజకవర్గం పెనుగొండ పరిధిలో సోమందేపల్లి మండల పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసుల సమక్షంలో కొంతమంది దుండగులు ఎస్సై పైనే తిరుగుబాటు చేస్తున్న సంఘటనను, సెల్ ఫోన్ లో చిత్రీకరిస్తున్న విలేఖరి బెస్త శ్రీనివాసులుపై అదే దుండగులు దాడికి తెగబడుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు. విలేఖరి బెస్త శ్రీనివాసులు సెల్ఫోన్ దుండగుడు అనిల్ లాక్కొని బండ కేసి కొట్టి ధ్వంసం చేశాడు. సోమిందపల్లి పోలీస్ స్టేషన్ లో రాత మూలకంగా ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదంటే ఈ ప్రభుత్వానికి పోలీసులపై ఉన్న గౌరవం, పోలీసులకు సామాన్య ప్రజలపై ఉన్న గౌరవం అర్థం అవుతుంది. మంత్రి సవితమ్మ నిద్ర లేచినప్పటి నుంచి కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలకు ఎక్కడా తావు లేదని, బలహీనులపై ఈగ వాళ్ళనివ్వమని, ఇది బీసీల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలో చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే అదే చట్టం ముందు నిలబెడతామనే మాటలు ప్రతి రోజు చూస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు రక్షణ కల్పిస్తారో లేదో కానీ, తన సొంత ఇలాఖాలోనే సాక్షాత్తు పోలీసుల సమక్షంలోనే ఒక బీసీ విలేఖరికి అన్యాయం జరుగుతుంటే, ఈ ప్రభుత్వంలో కదలిక లేదంటే మంత్రి మాటలలో విలువ ఎంతో అర్థమవుతుంది. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి, పార్టీలు మారుతుంటాయి, కానీ చట్టం మారదు. అందుకని పోలీసులు తాము చేయాల్సిన పనిని చట్టపరధిలో చేయకపోతే దాని ఫలితాలు పోలీసులే అనుభవించాల్సి వస్తుంది. అందుకని విలేకరి శ్రీనివాసులపై దౌర్జన్యం చేసిన సీసీ హరి, వారి అనుచరులు అనిల్, రామాంజిలపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షులు కెవి రమణ, కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమిందపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి, డి జి పి, ఎస్పిల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.

## ముస్లిం హక్కులను కాలరాచిన చంద్రబాబు ను చరిత్ర ఎన్నటికి క్షమించదు: హబీబుల్లా

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



భారత రాజ్యాంగ స్ఫూర్తి కి స్పష్టంగా వ్యతిరేకిస్తున్నా వక్ఫ్ బిల్లును సమర్థించి భారత రాజ్యగం ద్వారా భారత దేశ పౌరులైన ముస్లిం సమాజానికి సంక్రమించిన హక్కులను కాలరాచిన చంద్రబాబుకు చరిత్ర ఎన్నటికి క్షమించదు అనీ వైయస్సార్సీపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ భాకే హబీబుల్లా అన్నారు. గురువారం తన కార్యాలయంలో భారత రాజ్యాంగం ఆర్టికల్ 26 ప్రకారం దేశ పౌరులు వారి వారి మత పరమైన వ్యవహారాలు నిర్వహించుకునే హక్కు ఉంది. కానీ బీజేపీ కూటమి కేంద్ర ప్రభుత్వముతో చేతులు కలిపిన చంద్రబాబు సెక్యూలర్ భావాలను పక్కన బెట్టి మన పవిత్ర రాజ్యాంగ సెక్యూలర్ ఆశయాలకు తూట్లు పడిసేలా నిర్ణయాలు తీసుకొన్నారు. ముస్లిం మైనారిటీల హక్కులను కాల రాసి ముస్లింలకు తీరని అన్యాయం చేసారన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే అన్ని మతాలకు, అందరికి సమన్యాయం చేస్తాం అన్నారు. ముఖ్యంగా ముస్లీంలకు అండగా ఉంటామని మాట ఇచ్చిన చంద్రబాబు అధికారంలో వచ్చిన తర్వాత బీజేపీ కూటమి ప్రభుత్వం తెచ్చిన ముస్లీం వ్యతిరేక వక్ఫ్ సవరణ బిల్లును అడ్డుకొనే బలం ఉన్నా వక్ఫ్ బిల్లును పార్లమెంటులో అడ్డుకొనక మాట తప్పి, వక్ఫ్ బిల్లు విషయంలో భిన్నంగా నిర్ణయాలు తీసుకోడం జరిగిందన్నారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి సెక్యూలర్ భావాలకు వ్యతిరేకంగా ఎన్నో అభ్యంతకర సవరణ ఉన్నా రాజకీయ లబ్ది కోసం వాటిని ఒప్పుకొని ముస్లింలకు తీరని అన్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.ముస్లిం మత విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ వక్ఫ్ బిల్లును పార్లమెంటులో సెక్యూలర్ పార్టీలు ముక్తకంఠంతో ఈ బిల్లును అడ్డుకోన్నా, దేశంలో ఉన్న ముస్లింల పవిత్ర సంస్థలకు నిలయమైన వక్ఫ్ సంస్థ నందు ఈ బిల్లు ద్వారా ముస్లీంలకు తీవ్రఅన్యాయం జరిగే విధంగా బీజేపీ బాటలో నడుస్తున్న చంద్రబాబుకు భవిష్యత్తులో ముస్లింలు సరైన సమాధానం చెబుతారన్నారు.దేశంలో నివసిస్తున్న ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన సమ న్యాయం పాటించక వారి మనోభావాలకు దెబ్బతినే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నాము,

## లక్ష్య, ముస్కాన్, కాయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

### జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాభూమి, అనంతపురం



లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం కార్యాలయంలోని ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ , డిసిహెచ్ఎస్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం, ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్లు, , ల మెడికల్ ఆఫీసర్లు తో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క ఉద్దేశం అందరికీ అందుబాటులో సరసమైన, నాణ్యత మైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడమే లక్ష్యంగా నేషనల్ క్వాలిటీ అన్సూరెన్స్ ప్రోగ్రాంను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. కాయకల్ప, లక్ష్య, స్వచ్ఛ స్వస్త్ సర్వత్ర, మేరా హాస్పిటల్ ఆరోగ్య వ్యవస్థల్లో నాణ్యత ను నిర్ధారించడం, ఆరోగ్య వ్యవస్థల అంతట బెంచ్ మార్కులను రూపొందించడానికి ఉపయోగపడే సూచనలు అందిస్తుందని తెలిపారు. జి జి హెచ్ అనంతపురం నందు లక్ష్య ముస్కాన్ సర్టిఫికెట్లను పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈ సర్టిఫికెట్లు సాధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ఆదేశించారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మొదటి త్రైమాసికం లో లక్ష్యాలను సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆసుపత్రుల పరికరాలు, సౌకర్యాల వారీగా ఫండ్ వినియోగం జరిగే విధంగా చూడాలని, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇన్స్ట్రుమెంట్స్, ఎక్విప్మెంట్స్, అన్ని హాస్పిటల్స్ కోసం అనాలిసిస్ చేయాలన్నారు. నాణ్యమైన ధృవీకరణ పత్రాలు పొందడానికి వైద్యాధికారులు, సూపరింటెండెంట్, క్వాలిటీ కమిటీలు ఆరోగ్య సిబ్బంది అందరికీ అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, శిక్షణ ఇచ్చేందుకు ఒక నోడల్ అధికారిని నియమించాలని, జిల్లా నాణ్యత బృందానికి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వాహన ఇతరత్రా సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 8న జరగబోయే కార్యక్రమంలో కింద ధృవీకరించబడిన 13 సౌకర్యాల కోసం సర్టిఫికేట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన కంప్లైంట్లను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందని, కళ్యాణదుర్గం సంబంధించిన సమస్యను జనవరి 28 మాసంలో పంపడం జరిగిందని, గుంతకల్లు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య ఉందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై మండిపడ్డారు. జిల్లాలోని వైద్య అధికారులు, ఇతర శాఖల అధికారులతో, సిబ్బంది అందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. ఇలాంటి అలసత్వం వహించిన గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు. అనంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్ ను డి ఎం అండ్ హెచ్ ఓ ఈ బి దేవి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఈ బి దేవి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, జి జి హెచ్ ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీ ఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, లు, ల మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల ముఠా అరెస్ట్ - రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం -డి.ఎస్.పి. కెవి మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఇతర ప్రాంతం నుండి గంజాయి తీసుకువచ్చి హిందూపురంలో స్వీకరించే ఐదుగురిని అరెస్టు చేసి వారి నుండి 600 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు హిందూపురం డి.ఎస్.పి. కెవి మహేష్ తెలిపారు. గంజాయి సరఫరా చేసే పెనుకొండకు చెందిన సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ తోపాటు స్థానికంగా విక్రయించే హిందూపురం కు చెందిన జాహిద్ అహ్మద్, షేక్ తబ్రేజ్, సాయి వినయ్, ఇమ్రాన్ లను అరెస్టు చేసి వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హిందూపురం – సిరా జాతీయ రహదారికి సమీపంలోని బైలాంజనేయ స్వామి దేవాలయం వద్ద వచ్చిన సమాచారంతో ఆకస్మిక దాడులు నిర్వహించి పై ఐదుగురు గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందన్నారు. ఈ విచారణలో హిందూపురం పట్టణానికి చెందిన జహీద్ తరుచూ పెనుకొండ దర్గాకు వెళ్లేవాడన్నారు. ఈ క్రమంలో ఇతనికి పెనుకొండకు చెందిన బాబా ఫక్రుద్దీన్ తో పరిచయం ఏర్పడిందన్నారు. సుమారు ఏడాదిన్నర కాలంగా గుర్తుతెలియని ఫకీర్ల నుండి గంజాయిని కొనుగోలు చేసి హిందూపురం కు చెందిన జాహీద్ కు విక్రయించేవాడన్నారు. ఇలా కొనుగోలు చేసిన గంజాయిని 10 గ్రాముల ప్యాకెట్లు చేసి స్థానికంగా రూ.500 నుండి రూ.600 వరకు విక్రయించే వారన్నారు. ఈ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించి బైలాంజనేయ స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తుండగా ఆకస్మిక దాడులు నిర్వహించి విక్రేతలను బుధవారం అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. కాగా ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా, గంజాయి కార్యకలాపాల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, ఎస్సై శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మెన్ ముత్యాల రామగోవింద్ రెడ్డి ని సన్మానించిన మున్సిపల్ చైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండల వాసి జిల్లా పరిషత్ చైర్మన్‌గా వైఎస్ఆర్‌పార్టీ తరపున పోటీ చేసి ఏకగ్రీవంగా ముత్యాల రామ గోవింద రెడ్డి ఎన్నిక అయిన సందర్భముగా ముత్యాల రామగోవింద్ రెడ్డి ని మరియు బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షుడు సీలేకాంపల్లె వీరణరాయణ రెడ్డి ని బద్వేల్ మునిసిపల్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా సన్మానించిన వై ఎస్ ఆర్ పార్టీ మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి.మరియు బద్దెల శ్యాం సుందర్ రెడ్డి. ఈ సందర్బంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతు అటు ఎస్ ఆర్ కంట్రక్షన్స్ రంగంలోనూ మరియు రాజకీయ రంగం లోను ఇంకా మరెన్నో పదవులు సాధించాలని కోరుకుంటూ న్నానని తెలిపారు. బద్దెల శ్యామ సుందర రెడ్డి మాట్లాడుతూ మా బ్రహ్మంగారి మఠం మండలం వాసి జడ్పి టీ సి నుండి జడ్పి చార్మెన్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషం గా వుంది అని, ఆ వీరబ్రహ్మేంద్ర స్వామి దీవెనల వలన మీరు మరెన్నో పదవులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదర వారిపల్లె సర్పంచ్ చంద్ర ఓబుల్ రెడ్డి మరియు బద్వేల్ వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని బద్దెల శ్యాం సుందర్ రెడ్డి తెలిపారు.

## "హరిద్రా ఘటనం" తో మొదలైన శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ ప్రాంగణంలో గురువారం హరిద్రా ఘటనం – పసుపు దంచే సాంప్రదాయ కార్యక్రమం ప్రారంభమైంది. హిందూ సనాతన ధర్మంలో, ఏదైనా శుభ కార్యక్రమం లేదా సాంప్రదాయ కార్యక్రమాలు పసుపు పొడి తయారీతో ప్రారంభమవుతుంది. ఆలయ అర్చకులు మనోజ్ స్వామి మాట్లాడుతూ, హరిద్రా ఘటనం సమయంలో తయారు చేసిన పసుపు పొడిని వార్షిక బ్రహ్మోత్సవాలలో అభిషేకం, కళ్యాణం, అక్షింతలు తయారీలోను, పలు శుభకార్యాల్లో ఉపయోగిస్తారన్నారు. వందలాది మంది మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు రామనామ స్మరణతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. టిటిడి మహిళా ఉద్యోగులు ఈ శుభ సందర్భంగా "సారె" సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, పిఆర్వో (ఎఫ్ఎసి) కుమారి నీలిమ, ఎస్వీబీసీ ఓఎస్డీ పద్మావతి, అర్చకులు వీణా రాఘవాచార్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు

ప్రజాభూమి, పులివెందుల



ఎర్ర బ్యాడ్జీలు ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు, ఉద్యోగులు రెండవ రోజు విధులకు హాజరయ్యారు. ఎన్ ఎం యు ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజు లుగా అపరిష్కృత సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా రెండవ రోజు ఆర్టీసీ ఉద్యోగుల సమస్య లు త్వరత గతిగా పరిష్కరించాలని కోరుతూ ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమై న సమస్యలను పరిష్కరించేంతవరకు పలు రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతూ వస్తామని వారు తెలిపారు.

## గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం, నర్వకాటిపల్లి గ్రామ సచివాలయం ను గురువారం ఎంపీడీవో కులాయి బాబు సందర్శించడం జరిగింది. సచివాలయ సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ త్వరగా సర్వేలు పూర్తి చేయాలని మరియు పారిశుధ్యం తదితర అంశాలపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయిత కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలో అగ్నిమాపక కార్యాలయం నిర్మాణానికి గురువారం అధికారులు స్థల పరిశీలన చేశారు. ఆర్డిఓ సాయి శ్రీ తన సిబ్బందితో వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న 56/3 సర్వే నెంబర్ లో ఉన్న 78 సెంట్ల స్థలాన్ని అగ్నిమాపక కార్యాలయం నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అని అలాగే రహదారికి అనుకూలంగా ఉండేటట్టు చూడాలని ఎమ్మార్వో వరద కిషోర్ రెడ్డి తో అన్నారు. ఈ పరిశీలనలో వీఆర్వో నాయుడు. సర్వేయర్. తదితరులు ఉన్నారు

## ప్రజాబీష్టానికి వ్యతిరేకంగా చట్టం తెస్తున్న బిజెపి

ప్రజాభూమి, పులివెందుల



అమాయకుల భూములు లాక్కొని కార్పొరేట్ శక్తులకు అప్పగించడమే బిజెపి చేసే పని అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ఉత్తర ప్రదేశ్‌లో నేరం నిరూపితం కాకుండానే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అమాయకుల ఇళ్లను కూల్చేస్తున్నారు అన్నారు. మైనార్టీలు హాయిగా ఉన్నప్పుడే ఈ దేశమైనా పురోగతి దశలోకి పరిగెడుతుంది అన్నారు. అది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన అన్నారు. ఇప్పుడున్న వక్ఫ్ చట్టం వల్ల మొత్తం దేశమే ముస్లిముల చేతిలోకి వెళ్తుందని హిందువులను భయపెట్టి ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా చట్టం తెస్తున్నారు అన్నారు. దీని ఫలితం బిజెపి అనుభవిస్తుంది అన్నారు. ఈ చట్టానికి మద్దతు తెలిపిన ప్రాంతీయ పార్టీలు రేపు జవాబు దారీగా ఉండాల్సి వస్తుంది అన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలుఅన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలపనూరు లో ఫ్రైడే- డ్రైడే పై అవగాహన కార్యక్రమం

### సబ్-యూనిట్ అధికారి: సిద్దయ్య

ప్రజాభూమి,పులివెందుల(సింహాద్రిపురం)



కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని బలపనూరు గ్రామములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- ఫ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చు అని, డ్రైడే పాటించు విధానం. మన ఇంటి లోపల బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గుడ్లు పెట్టును.దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును.లార్వా దోమగా మారక ముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టవలయును, ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. మనం సాధా రణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుం టాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారమునకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును.ఇది ఖర్చులేని విధానం సులభముగా చేసుకొనవచ్చును.ఎటు వంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావర ణం కలుషితం ఉండదు. ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్థవంతంగా అరికట్టవచ్చని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో హెల్త్ సూపర్ వైజర్ ఖలీల్ బాషా, ఆరోగ్య కార్యకర్త గంగా దేవి,ఆశా కార్యకర్త లు శివ కామేశ్వరీ, సుదేష్ణ, శైలజ పాల్గొన్నారు.

## చేతి పంపు బోరింగులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి: సిపిఐ డిమాండ్

### ఎండ తీవ్రతకు చేతి పంపు బోరింగులు ప్రజలకు అవసరం: అధికారులు గుర్తించాలి ?

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలంలో 17 పంచాయతీల్లో చేతిపంపు బోరింగులు చాలా వరకు రిపేర్లు చేయకపోవడం, నూతనంగా చేతిపంపు బోరింగ్ లకు ఉన్నతాధికారులకు మండల అభివృద్ధి అధికారులు చర్చించి ప్రజా అవసరాల కోసం ప్రతి పంచాయతీకి రెండు నూతన బోరింగులు చొప్పున 50 బోరింగులు మండలంలో అవసరం ఉన్నదని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బృందంతో మండల అభివృద్ధి అధికారి ఏవో రమణయ్యకి వినతి పత్రం అందించడం జరిగింది,

ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు మాట్లాడుతూ గతంలో బోరింగ్ మెకానికల్ ద్వారా ఏ ఏ గ్రామాలలో రిపేరు ఉన్నది అని ఎప్పటికప్పుడు తెలుసుకొని మరమ్మతులు చేయించడం జరుగుతూ ఉండేది . కానీ ఇప్పుడు అలాంటివి ఏమీ లేకపోవడం వలన ప్రజలు నీటి సమస్య తీవ్రమైనది. ప్రధానంగా బూరగమానుపల్లె నుండి గానుగపెంట వరకు స్మశానాల స్థలాల వద్ద, నిత్యం ప్రజలు ఉండే ప్రాంతాలలో చేతి పంపు బోరింగ్ లు ఉండేవి కానీ ఏ ఒక్క బోరు కూడా రిపేరు చేయకపోవడం, కొత్త బోర్ వేయకపోవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మేకలకు, గొర్రెలకు , పశువులకు ఇబ్బంది లేకుండా గ్రామాలలో ఎక్కువగా , బీడు భూములు ఉండేవి. అందువలన ఎలాంటి ఇబ్బంది లేకుండా వుడేవి. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయింది. అందువలన మండల అభివృద్ధి అధికారులు 17 పంచాయతీల్లో ఏ ఏ పంచాయతీల్లో అవసరమని గుర్తించి, నూతన బోర్లకు అనుమతులు తీసుకురావాలని, పాత బోరింగులు రిపేరి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, చెన్నయ్య, ఫిరోజ్,, వీరయ్య, నరసింహులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట అభివృద్ధి కొరకు మూడు కోట్ల 35 లక్షలు మంజూరు

### మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర అసెంబ్లీ అధ్యక్షులు ఎం.వి రమణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలోని 13 పంచాయతీలకు అభివృద్ధి కొరకు మూడు కోట్ల 35 లక్షలు మంజూరు అయిందని బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు ఎంవి రమణ టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వి రమణ తెలిపారు గురువారం నాడు స్థానిక హరిత హెూటల్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వం ఏర్పడి పది నెలలలో అనేక అభివృద్ధి పనులతో పాటు ఒక్కొక్కటిగా ప్రజలకు చెప్పిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల మండలాలు పొందుతున్నారని అన్నారు అలాగే అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు సహకారం మరియు ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో నడుస్తున్న ఒంటిమిట్ట మండలం,కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ పది నెలలు కావస్తున్న అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట మండలాన్ని ప్రత్యేక దృష్టితో శ్రీరామ ఎత్తిపోతల పథకం పనులు మరమ్మత్తులు చేయించి చెరువులో నీళ్ల కొరత లేకుండా రాబోయే రోజుల్లో చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారుఅదేవిధంగా "పల్లె పండుగ" భాగంగా ఒంటిమిట్ట మండలానికి 68 పనులు గాను మూడు కోట్లకు పైగా నిధులు మంజూరు కావడంలో కృషి చేసినందుకు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కి మరియు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కి ధన్యవాదాలు తెలిపారు ఒంటిమిట్ట మండలాన్ని రాబోయే రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చమర్తి జగన్ రాజుగారు అన్నారు అదేవిధంగా కార్పొరేషన్ లోన్లు మరియు మినీ గోకులాలు వంటి అభివృద్ధి కార్యక్రమాలకి పూర్తి సహకారం అందిస్తున్న జగన్మోహన్ రాజు గారికి మరియు ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి గారికి ఒంటిమిట్ట మండల ప్రజల తరఫు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఒంటిమిట్టమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి నాయుడు క్లస్టర్ ఇంచార్జి ఎస్.వి.రమణ బీసీ సెల్ రాజంపేట అసెంబ్లీ అధ్యక్షులు ఎంవి రమణ, మండపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, హరినాధ రెడ్డి చింత గింజల సుబ్రహ్మణ్యం పత్తి సుబ్బరాయుడు సర్పంచ్ లక్ష్మి నరసయ్య గుడిచర్ల శ్రీనివాసులు కదిరే నాయుడు మల్లికార్జున కత్తి చంద్ర శ్రీనివాసులు ఐవారయ్య పత్తి మాజీ సర్పంచ్ నర్సింహులు వెంకటసుబ్బయ్య శ్రీనివాసరాజు మండల

## పారిశుద్ధంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం: ఎంపీడీవో వెంగముని రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండల పంచాయతీ లలో పారిశుద్ధంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్లకు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి గురువారం మైదుకూరు మండలంలోని నంద్యాలంపేట ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ నందు గ్రామపంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో వెంగముని రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలను ఆదర్శ, పరిశుభ్రమైన పంచాయతీల కోసం సంకల్పంతో ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు . పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నియంత్రణ మరియు పచ్చదనాన్ని పెంపొందించాలని ఎంపీడీవో సూచించారు. అంతకుముందు ఎంపీడీవో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ,జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఈవో పి ఆర్ డి సురేష్ బాబు, డి పి ఆర్ సి రిసోర్స్ పర్సన్ ఆమోస్, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర,ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి...పేదల పాలిట పెన్నిధి

### సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన మా రెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మారెడ్డి లతా రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో బాధిత కుటుంబాలకు ఆమె చేతుల మీదుగా సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుంది అన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరు అవుతాయన్నారు కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తుందన్నా రు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు కార్యకర్తలు బాధితులు పాల్గొన్నారు.

## భారత మాత వీరపుత్రుడు ఛత్రపతి శివాజీ

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

భరత మాత వీర పుత్రుడు, మరాఠా సామ్రాజ్య యోధుడు, సౌర్యం, పరాక్రమం, ధర్మ పరిపాలనకు చిహ్నమైన మహా వీరుడు ఛత్రపతి శివాజీ అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డా. దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ మొగల్ విధ్వంసానికి ఎదురొడ్డి, హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించి, సనాతన ధర్మాన్ని రక్షించి, దార్శనిక సుపరిపాలన మనకు అందించిన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, వెంకట రమణ, చెన్నకృష్ణా రెడ్డి, జయచంద్ర, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట పెన్షన్ ను వెంటనే విడుదల చేయాలని నిరసన

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ సిపిఐ నేతృత్వంలో నిరసనకు దిగారు. ఎంతో అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చేసిన తమకు పెన్షన్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని పెన్షనర్స్ లు తమ ఆందోళనను వెలిబుచ్చారు. తమకు వెంటనే కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు చేసిన రిటైర్డ్ ఉద్యోగులు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

## పుల్లయ్యగారిపల్లిలో ఘనంగా నడివీధి గంగమ్మ జాతర వేడుకలు..!

### గంగమ్మకుపట్టువస్త్రాలు సమర్పించిఅమ్మవారిని దర్శించుకున్న పులివర్తి వినీల్..

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండలపరిధిలోని పుల్లయ్యగారిపల్లిలో గురువారం, అంగరంగ వైభవంగా నడివీధిగంగమ్మ జాతరఘనంగా నిర్వహించారు. పుల్లయ్యగారిపల్లి జాతర వేడుకలకు ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు వినీల్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు, గ్రామస్థులు. జాతర వేడుకలను పురస్కరించుకుని గ్రామనడిబొడ్డున కొలువుదీరిన గంగమ్మ వారి విగ్రహాన్ని పసుపు కుంకుమలతో సుగంధభరిత పుష్పాలతో విశేషంగా అలంకరించారు. పులివర్తి వినీల్ నడివీధి గంగమ్మనుపట్టు వస్త్రాలుఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వినిల్ మాట్లాడుతూ చంద్రగిరి మండలం పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పులివర్తి వినీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లినేనిసుబ్రహ్మణ్యం నాయుడు,గౌస్ బాషా,ధనంజయ రెడ్డి, రమేష్ రెడ్డి,వినోద్ రెడ్డి,సునీల్,తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఏనుగుల దాడుల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ,చంద్రగిరి:



నియోజకవర్గంలోని చిన్నగొట్టిగల్లు , ఎర్రవారిపాళ్యం, చంద్రగిరి మండలాలలో ఏనుగులు పంటను నష్టపరిచాయి.మూడు మండలాలలో 64 మంది రైతులు పంటలు నష్టపోగా సుమారు 10 లక్షల 24 వేలా 194 రూపాయలను రైతులకుఎమ్మెల్యే పులివర్తి నాని నష్టపరిహారాన్ని అందించారు.పంట పొలాలపై ఏనుగుల దాడులు పంట నష్టం పై గత అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించాలని కోరారు.ఈ నష్టపరహారాన్నిపార్టీలకు అతీతంగా నష్టపోయిన రైతులందరికీ ఆర్థిక సాయం అందేలాచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఏనుగుల దాడులలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం రైతుకు బాసటగానిలుస్తుందని ఎమ్మెల్యే నాని తెలిపారు. మీ ఆధారాభిమానాల వల్లేనేను మీకు ఈఆర్థిక సహాయాన్ని తేగలిగానని తెలిపారు.రైతుల కష్టం నాకు తెలుసు కాబట్టి అటవీ శాఖ అధికారులనుకూడా రైతులకు సహకరించాలని కోరాననితెలిపారు.ఈనష్టపరిహారంరావడానికి కారణమైన చంద్రగిరి ఎమ్మెల్యే నానికి రైతులు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

## బీసీ బాలికల వసతి గృహం త్వరలో మంజూరు

### సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన రజక సేవా సంఘం అధ్యక్షులు దేవలూటి శంకర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని పదవ వార్డు సచివాలయానికి-6కి సమాచారం అందించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి మురళి సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన సమాచారంను ఆంధ్రప్రదేశ్. బీసీఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్ కి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను పంచాయతీ సెక్రెటరీ మురళి జేఏసీ చైర్మన్ రంగనాయకులు నుండి ఆన్లైన్లో వాయిస్ మెసేజ్ ద్వారా పూర్తి వివరాలను సీఎం ఓ కార్యాలయానికి పంపించడం జరిగింది.జిల్లా మరియు డివిజన్ అధికారుల సహకారంతో త్వరలోనే బీసీ విద్యార్థినిలకు వసతిగృహం ఏర్పాటకానుందని తెలిపారు.

## విద్యార్థులకు సృజనాత్మక పెంచడమే భాష్యం స్కూల్ ప్రథమ లక్ష్యం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి. తీయడంలో భా ఎల్లప్పుడూ ముందుంటాయని మార్కాపురం భాషం పాఠశాల ప్రిన్సిపాల్ భాష్యం విద్యాసంస్థలు కె.వి నాగరాజు పేర్కొన్నారు. ప్రకాశం జోన్ జెడ్ శ్రీకృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని భాష్యం పాఠశాలలో గురువారం ఉదయం అచీవ్మెంట్ ఫెస్ట్ వేడుకలు ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా 2024- 25 విద్యా సంవత్సరంలో విద్యార్థికి, విద్యార్థులు ఆయా విభాగాలలో సాధించిన బహుమతులను ప్రదర్శించారు.విద్యార్థులు తాము పొందిన బహుమతులను పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ప్రదర్శిస్తూ, తమ సంతోషాన్ని ఉపాధ్యాయులతో విద్యార్థులతో పంచుకున్నారు. తోటి విద్యార్థు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్,పలువురు ఉపాధ్యా యులు విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, టిటిల్ చాంప్స్ ఇంచార్జ్ హేమసుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చిన్నగొట్టిగల్లు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

**-చిన్నగొట్టిగల్లుమండలానికి సుమారు పశువులు నీళ్లు తాగడానికి 83 నీటి తొట్లు మంజూరు..**

**- రంగన్నగారిగడ్డగ్రామంలోనీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ..**

ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎండ తీవ్రత దృష్ట్యా మూగజీవాలను త్రాగు అందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ వ్యాప్తంగా 457 నీటి తొట్టెలను ఎం.ఎల్. ఏ మంజూరు చేయించారు.దానిలో భాగంగా చిన్నగొట్టుగల్లు మండలానికి సుమారు 83 నీటి తొట్టెలను మంజూరు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని దానిలో భాగంగా రఘునన్నగారిగడ్డ గ్రామంలో నీటి తోట్టుకు ఎమ్మెల్యే పులివర్తి నాని భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచు



కొని పాడి ఆవులకు నీరు త్రాగడానికి గ్రామాలలో నీటి తోట్లు లేక చాలా ఇబ్బంది అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దృష్టికి తీసుకెళ్తే సాను కూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి నియోజవర్గానికి 457 నీటి చెట్లు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఎన్.ఆర్జీ.ఎస్ నిధులతో నీటి తొట్ల నిర్మాణాలు చేపట్టను న్నారు. ఒక్కొక్క నీటి తొట్టెకు 38 వేల రూపాయలను మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆయా పంచాయతీలలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పాడి ఆవుల కోసం నీటి తొట్లు నిర్మిస్తున్నట్లు మండల ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాప్రస్థానానికి ఫ్రీజర్ బాక్స్ అందజేత దాతృత్వాన్ని చాటుకున్న పోలేపల్లి జనార్దన్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తర్లుపాడు మండల తర్లుపాడు హిందూ స్మశాన అభివృద్ధికి మండల ప్రజల అవసరాల కోసంఅవసరార్థం చనిపోయిన వ్యక్తులను భద్రపరిచే ఏసీ ఫ్రిజర్ బాక్స్ ని తర్లుపాడు గ్రామ వాసి , వాసవి సత్ర సముదాయాల జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి జనార్దన్ రావు వారి తల్లితండ్రులు క్రి శే బాల కాశయ్య వీరి ధర్మపత్ని ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు.ఆధునిక సౌకర్యాలు కల్గిన ఒక లక్ష రూపాయల విలువైన ఏసీ ఫ్రీజర్. బాక్సిహిందూ. మహా ప్రస్థానం అభివృద్ధ కర్త ,ఉపాధ్యాయుడు కశ్శెట్టి జగన్



అందించారు.పలువురు సేవాదాతృత్వం చాటుకున్న పోలేపల్లి జనార్దన్ నీ అభినందనలు తెలిపారు ఈ ఉచిత ఫ్రిజర్ సౌకర్యాన్ని ప్రతి ఒక్క హిందువులు వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. కావాల్సిన వారుసంప్రదించవలసిన వారు:కశ్శెట్టి.జగన్.కు ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్ 9885021929 కు కాల్ చేస్తేఅందుబాటులోఉంచుతామని ఆయన అన్నారుఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు.జవ్వాజివిజయభాస్కర్ రావు, నేరెళ్ల సాంబశివరావు , దొగిపర్తి మల్లికార్జున రావు, చినమనగొండ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## డ్రైవింగ్ తో ఉపాధి అవకాశాలు మెండు - రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె

డ్రైవింగ్ నేర్చుకోవడం వలన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండు ఉంటాయని రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరసింహులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కాలేజీ రోడ్డులో ఉన్న దివ్వ రామంలో కవి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులు బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యం దాతల



సహకారంతో నిరుద్యోగులకు ఉచితంగా డ్రైవింగ్ నేర్పించడం సంతోషకరమని చెప్పారు. డ్రైవింగ్ నేర్చుకున్న వారు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. డ్రైవింగ్ నేర్చుకొనే సమయంలో మెళకులుగా నేర్చుకొని నైపుణ్యం ప్రదర్శించాలని కోరారు. డ్రైవింగ్ నేర్చుకున్న వారికి ఆయా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయాని చెప్పారు. ఖాళీగా ఉన్న నిరుద్యోగ యవత, యవకులు డ్రైవింగ్ నేర్చుకొని ఉద్యోగాలు పొందడం వలన కుటుంబాలను పోషించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి డ్యాన్స్ అకాడమీ నిర్వహకుడు కవి ప్రసాద్ రావు, విద్యార్థులు, బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థిరమైనవ్యాపారఅభివృద్ధికి గ్రీన్ టెక్నాలజీ సదస్సు (ఇ టి బి ఎస్ ఎస్ బిఎస్-2025)విజయవంతం.

ప్రజా భూమి,చంద్రగిరి:

మోహన్ బాబు విశ్వవిద్యాలయం లోని కామర్స్ మరియు మేనేజ్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో సత్త్వ, హెర్విక్, ఎస్ కె బి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సహకారంతో ఎమర్జింగ్ టెక్నాలజీస్, బిజినెస్, సస్టైనబుల్ ఇన్నోవేటివ్ బిజినెస్ ప్రాక్టీసెస్, అండ్ సోషియల్ వెల్-బీయింగ్-2025 ద్వితీయ జాతీయ సదస్సు ఏప్రిల్ 2, 3, తేదీల్లో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సదస్సులో గ్రీన్ టెక్నాలజీస్ అండ్ ద సర్క్యులర్ ఎకానమీ: పాత్వే ఫర్ సస్టైనబుల్ బిజినెస్ గ్రోత్ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. న్యూఢిల్లీకి చెందిన ప్రసిద్ధ ఆర్థికవేత్త, అంతర్జాతీయ ద్రవ్య నిధి సలహాదారు డా. చరణ్ సింగ్ ఆర్థికాభివృద్ధిలో సేంద్రీయ వ్యవసాయం, స్థిరమైన జీవనశైలులు చేసే పాత్రను వివరించారు. బెంగళూరు గ్రీన్ టెక్నాలజీ నిపుణులు డా. చంద్రనాథ్ భాట్లా తన ఉపన్యాసంలో సాంకేతిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ,



మరియు సామాజిక అవసరాల మధ్య సమతుల్యత అవసరాన్ని నొక్కిచెప్పారు. హైదరాబాద్ కు చెందిన మరొక గ్రీన్ టెక్నాలజీ నిపుణుడు దేబాశిష్ ఘోష్ వనరుల సమర్థవంతమైన వినియోగం, రీసైక్లింగ్, వ్యర్థాలను తగ్గించడం, మరియు సహజసిద్ధమైన ఉత్పత్తుల అభివృద్ధి పై వ్యర్థాల నియంత్రణపై దృష్టి పెట్టాలని విశ్లేషించారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం ప్యానెల్ చర్చకు మోడరేటర్ వ్యవహరించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పరిశోధనా స్కాలర్లు మరియు విద్యార్థులు గ్రీన్ టెక్నాలజీల యొక్క వివిధ అంశాలపై తమ పత్రాలను సమర్పించారు.ఈ సదస్సు ముగింపు కార్యక్రమం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళావిశ్వవిద్యాలయంలోని ఎంబీఏ విభాగం ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్. జె. కాత్యాయని నిర్వాహకులు మాట్లాడుతూ వృత్తాకార ఆర్థిక వ్యవస్థపై అవగాహన తీసుకు రావడానికి సెమినార్కు మంచి అంశాన్ని ఎంచుకున్నారని అభినందించారు. భవిష్యత్తులో గ్రీన్ టెక్నాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని, మరింత పరిశోధన అవసరమని ఆమె అన్నారు. సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు డీన్ ఇంచార్జి డా. టి. మాధవిని వైస్-చాన్స్ లర్ డా. కె. కరుణాకరన్, రీసెర్చ్ %ు% ఇన్నోవేషన్స్ డైరెక్టర్, డా. ఎ. శ్రీనివాసులు, అక్రెడిటేషన్ %ు% ఫ్యాకల్టీ డీన్ డా.ఐ. శివ అభినందించారు. ఈ సదస్సు స్థిరమైన వ్యాపార ప్రాక్టీసులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మరియు వినూత్నత ప్రాధాన్యతను నొక్కిచెప్పింది, దీర్ఘకాలిక ఆర్థిక పర్యావరణ అభివృద్ధికి దారి చూపించిందని స్పష్టం చేశారు.

## వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి 32 మండలాల రైతులను ఆదుకోవాలి

### 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ బాబుకు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర బిజెపి నాయకులు ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా జాతికి అంకితం చేసి ప్రజలను, రైతులను అవమానించారు.. ఈ కారణంగా వారు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కావున ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించి తక్షణమే పెండింగ్ పనులు మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల చేసి కరువు ప్రాంతాలు అయినటువంటి మార్కాపురం కనిగిరి, దర్శి, గిద్దలూరు, యర్రగొండపాలెం, కడప మరియు నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని 32 మండలాల్లోని ఆయా ప్రాంతాల రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవాలని కోరుచున్నాము. ఈ విషయాన్ని తమరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి అలాగే అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతారని భావిస్తున్నాము. అంతేకాకుండా తమరు ఈ ప్రాంత వాసి కనుక వెలిగొండ ప్రాజెక్టు యొక్క



స్వరూప స్వభావం మీకు తెలుసు, గతంలో మీరు ఈ ప్రాజెక్టు కోసం పలు విధాలుగా పోరాటాలు చేసి ఉన్నారు. ఈ ఏడాది మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానం గురించి ప్రస్తావిస్తూ ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న వరద జలాలను ఒడిసిపట్టి గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన 45 టీఎంసీల నీటిని కొరత లేకుండా అందిస్తామని చెప్పడం సంతోషించదగ్గ విషయం.ఈ విషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా కోరుచున్నాము. కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగులు నింపే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మీ సహాయ.సహకారాలుఅందించాలని ఉన్నతాధికారులు కూడా సత్వర చర్యలు తీసుకునే విధంగా మీరు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము

## ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి, అక్కడ అన్ని రైళ్లు ఆగేటట్లు చూడాలి

### - డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప

కడప జిల్లాలో చెన్నై - ముంబై రైలు మార్గం లో వున్న ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి, అక్కడ అన్ని రైళ్లను అపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట లో అతి పురాతనమైన శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం వుందని అందువల్ల ఒంటిమిట్ట రెండవ అయోధ్య గా పేరు గాంచిందని ఒంటిమిట్ట ను ఆంధ్రా భద్రాచలం అని కూడా పిలుస్తారు అని అన్నారు. శ్రీరామ భక్తులు నిత్యం తండోప తండాలుగా తరలి వస్తుంటారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం



అధికారికంగా ఒంటిమిట్ట లో శ్రీ రామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తూ వుంది. ఈ దేవాలయం టిటిడి పరిధిలో ఉంది. ఇక్కడ రైల్వే స్టేషన్ వున్నప్పటికీ రైళ్లు ఆగనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించి తిరుమల, వెంకటాద్రి, రాయలసీమ, గుంటూర్ ఎక్స్ప్రెస్ తదితర అన్ని రైళ్లు ఆగేటట్లు రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.క్లీన్ ఎయిర్ సిటీగా కడప ఎంపిక కావడం హర్షణీయంకేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గాలి నాణ్యత నివేదికలో 42 పాయింట్లతో కడప నగరం రాష్ట్రం లోనే అత్యంత క్లీన్ ఎయిర్ సిటీగా ఎంపిక కావడం హర్షణీయం, అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు. 52 పాయింట్లతో నెల్లూరు రెండవ స్థానం లో,56 పాయంట్ల తో కర్నూల్, ఒంగోల్ 3 వ స్థానం లో వుండగా,120 పాయింట్ల తో వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం హర్షణీయమని తులసి రెడ్డి అన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677